1. 4. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 296 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## కేరళం ఎన్నికల్లో యూడిఎఫ్ సెంచరీ కొట్టడం ఖాయం

- రాహుల్ గాంధీకి శాలువా కప్పి స్వాగతం పలుకుతున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:**
కేరళంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ సారధ్యంలోగల యూడిఎఫ్ మొత్తం 140 సీట్లకు గాను 100కు పైగా సీట్లను గెలుచుకుంటుందని 2 లో..



## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి31 వెలుతురు:**
ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు.ఉపాధి లేక 2 లో..

## మూసీపై ఆన్‌లైన్లో
# ప్రజాభిప్రాయ సేకరణ



### ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ

అభివృద్ధిపై ప్రజలకు అవగాహన

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,మార్చి31 వెలుతురు:**
మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని 2 లో..

## ట్యాంక్ బండ్ ఐమాక్స్ థియేటర్ ఎదురుగా లేక్ వ్యూ పార్క్ వద్ద మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలు

- ఏప్రిల్ 11 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదిగా ప్రారంభం
- మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ



**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:**
ట్యాంక్ బండ్ ఐమాక్స్ థియేటర్ ఎదురుగా లేక్ వ్యూ పార్క్ వద్ద ఏప్రిల్ 11 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదిగా ప్రారంభించుకునే మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ , ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్ , బిర్ల ఐలయ్య,ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కవ్వంపల్లి సత్యనారాయణ, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్ 3 లో..



## 2నుంచి గ్రామసభల నిర్వహణ

- కొత్త పథకాలపై ప్రజలకు అవగాహన
- కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,మార్చి31 వెలుతురు:**
ఏప్రిల్ 2 నుంచి గ్రామ సభలు, వార్డు సభలను కచ్చితంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సభలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన 2 లో..



## ఉచిత బస్సుతో మహిళలకు మేలు

- పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు
- ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి 2 లో..

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్



**న్యూఢిల్లీ,మార్చి31 వెలుతురు:**
కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. వాతావరణ మార్పుల వల్ల ఆమె పొట్ట, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌కు గురవ్వడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు సర్ 2 లో..

## బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం



**కోల్‌కతా,మార్చి31 వెలుతురు:**
భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత 2 లో..

## జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

- అభినందనలు తెలిపిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,మార్చి31 వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా రెండో ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు 2 లో..

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

- కేరళ ప్రచారం కోసం 30న అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్,మార్చి31 వెలుతురు:**
ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృధా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, 2 లో..

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

- ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు
- అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు
- మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత



**తిరువనంతపురం,మార్చి3 వెలుతురు:**
కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ 2 లో..




### నేడు పార్లమెంట్ ముందుకు
## అమరావతి బిల్లు

- ఇక శాశ్వత రాజధానిగా అమరావతి
- ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం
- టిడిపి ఎంపిలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి

**న్యూఢిల్లీ,మార్చి31 వెలుతురు:**
రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని 2 లో..

## అమరావతిపై
# కేంద్రం చట్టం

- దీనిని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైకాపా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు



**అమరావతి,మార్చి31 వెలుతురు:**
అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో.. మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. దాంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారన్నారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని స్పష్టం చేశారు. 2 లో..

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్

గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆరోగ్యం మెరుపడిన తర్వాత మంగళవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.మార్చి 24న చికిత్స కోసం సోనియాగాంధీ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు డాక్టర్ డి.ఎస్.రాణా, డాక్టర్ ఎస్. నంది, డాక్టర్ అరూప్ బసుల బృందం పర్యవేక్షణలో చికిత్సనందించడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గించడానికి ఆమెకు యాంటీబయోటిక్స్ అందించారు. చికిత్సకు స్పందించి ఆమె కోలుకున్నారు. మంగళవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుంది అని ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ వెల్లడించారు.

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

## అమరావతిపై కేంద్రం చట్టం

నేరచరిత్ర ఉన్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రేణులకు హితవు పలికారు. పార్టీలోని కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలంటూ ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యకర్తలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నామని వివరించారు. ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ఎ÷-లాంట్‌కు సైతం శంకుస్థాపన చేశామని చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారు.. నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని అందించిందని చెప్పారు. మిగులు నీళ్లను రాయలసీమకు అందిస్తున్నామని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లకు సైతం మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు కూడా చేపట్టామని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తెచ్చామన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవులు కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మగ్గాలు ఉన్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్న చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ విజయాలు గ్రామీణాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమని పవన్ అన్నారు. అదేవిధంగా సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శృంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని తెలిపారు. గ్రామ స్థాయిలో పేదరిక నిర్మూలన, జీవనోపాధి మెరుగుదల అంశాల్లో వైఎస్ఆర్ కడప జిల్లా చెమ్ముళ్లపల్లి గ్రామం జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించగా, మౌలిక సదుపాయాల కల్పనలో స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీల్లో ప్రకాశం జిల్లా గుండమల గ్రామ పంచాయతీ మూడో స్థానంలో నిలిచింది. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడో అత్యుత్తమ మండలంగా ఎంపిక కావడం ప్రత్యేకంగా నిలిచింది. గత ఏడాది కూడా పంచాయతీరాజ్ శాఖ వివిధ విభాగాల్లో నాలుగు అవార్డులు గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ విజయాలకు కారణమైన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు అందరికీ పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి తమ కృషిని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను మోపాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ ప్రక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోందని అన్నారు.

# మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్దిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷-రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

ఒకరోజు ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేదని అన్నారు. మీకు మా మీద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు.

సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పలనాయుడు వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడి దార్శనికత అందరికీ తెలుసునన్నారు. అమరావతి కోసం ప్రాణత్యాగం చేసిన రైతులకు ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపి అప్పలనాయుడు చెప్పారు.

# ఉచిత బస్సుతో మహిళలకు మేలు

**హైదరాబాద్,మార్చి31 వెలుతురు:**
తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.

# 2నుంచి గ్రామసభల నిర్వహణ

సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలు, పురోగతిపై మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలియజేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సభల సందర్భంగా లబ్దిదారుల అభిప్రాయాలను సేకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఫీల్డ్ స్థాయిలో అమలు, ప్రజల భాగస్వామ్యం, విభాగాల మధ్య సమన్వయం ఎంతో కీలకమని సిఎస్ పునరుద్ఘాటించారు. కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు.అనంతరం ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ గ్రామ సభలలో అనుసరించాల్సిన కార్యకలాపాల క్రమాన్ని కలెక్టర్లకు వివరించారు. అన్ని జిల్లాల్లో సమావేశాలు ఒకే విధంగా, సమర్థవంతంగా జరగేందుకు నిర్మిత అజెండాను ఆయన వివరించారు.



కాగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ / అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి మాట్లాడుతూ వార్డు సభల సందర్భంగా 100 శాతం పన్ను వసూళ్లు సాధించిన మున్సిపల్ సిబ్బందిని సత్కరించాలని సూచించారు. ఇది పట్టణ పాలనలో ఉత్తమ పనితీరును గుర్తించి ప్రోత్సహించడానికి చేపట్టిన చర్య అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు ప్రసంగిస్తూ ఏప్రిల్ 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న హెల్త్ వీక్ గురించి కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## కేరళం ఎన్నికల్లో యూడిఎఫ్ సెంచరీ కొట్టడం ఖాయం



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఆదూరు, అరుణ్ ముల నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గతంలో వయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గంతో అనుబంధం కలిగిన రాహుల్ గాంధీ, ఈ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మహిళలను చైతన్యపరుస్తున్న కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీల ప్రచారం కారణంగా ఈ సారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా యూడిఎఫ్ పయనమవుతోందని అన్నారు. కేరళంలో తెలంగాణ రాష్ట్రం తరపున ఇప్పటికే పలువురు మంత్రులు ప్రచారంలో పాల్గొంటున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వివిధ సభల్లో పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. కేరళంలో లోక్‌సభ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజల మనసులో మార్పు వాతావరణాన్ని స్పష్టంగా చూపించాయి. ఇప్పుడు అదే ఉత్సాహంతో శాసనసభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ ఇవ్వాలని మంత్రి కోరారు. ఈసారి 100కి పైగా సీట్లు గెలవడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పాలనాపరంగా లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డిఎఫ్ ) విఫలమైందని, అదేవిధంగా బిజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలియన్స్ (ఎన్ డి ఏ) ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యూడిఎఫ్ మాత్రమే కేరళంను అభివృద్ధి పథంలో నడిపించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేరళంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎఐసిసి నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి శాలువా కప్పి స్వాగతం పలుకుతున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 నిర్వహణ






**హైదరాబాద్, వెలుతురు మార్చి 2026:** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇనిస్టిట్యూట్‌లో రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్–2026ను నిర్వహించారు. తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 150 మంది పోటీదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "కేంద్ర బడ్జెట్ 2026: వికసిత్ భారత్–2047 దిశగా యువతకు మార్గాన్ని బలోపేతం చేయటం" ఇతివృత్తంపై పోటీదారులు చర్చించి.. అభిప్రాయాలను, విధానపరమైన సూచనలను పంచుకున్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. విద్యాభ్యాసంతో పాటు నైపుణ్యాభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఉపాధి అవకాశాలు లేవని.. పరిస్థితులకు అనుగుణంగా మార్పు, ఆవిష్కరణ, పని నైపుణ్యంపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు శ్రీ అన్సుమన్ ప్రసాద్ దాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోటీదారులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ నిర్మాణ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్య ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. విజేతల ప్రకటనతో ఈ పోటీలు ముగిశాయి. ప్రథమ స్థానం– టి.నిఖిత, హైదరాబాద్; ద్వితీయ స్థానం– కె. అఖిల, ఖమ్మం; తృతీయ స్థానం– జె. ప్రగతి, జగిత్యాల.. విజేతలుగా నిలిచారు. వీళ్లు భారత పార్లమెంటులో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, మీడియా, కమ్యూనికేషన్ అధికారిణి శ్రీమతి వర్గంతి గాయత్రి, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఈఎఫ్ఎల్‌యూ) అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీ రాజారాం, సీనియర్ జర్నలిస్టు శ్రీ దిలీప్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.ఎన్. జగన్ జ్యూరీ ప్యానెల్ సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యూత్ అధికారి శ్రీ టి. ఇసయ్య నిర్వహించారు. మై భారత్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ ఐమాక్స్ థియేటర్ ఎదురుగా లేక్ వ్యూ పార్క్ వద్ద మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలు

, ముఠా గోపాల్ , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , మాజీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, కార్పొరేషన్ చైర్మన్ లు, నూతి శ్రీకాంత్ గౌడ్ ,మెట్టు సాయి కుమార్, జెరిపాటి జైపాల్ , బీసీ సంఘాల నేతలు, జాతీయ బీసీ మేధావుల ఫోరమ్ చైర్మన్ ఆళ్ల రామ కృష్ణ, మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, జాజుల శ్రీనివాస్ గౌడ్ ,దాసు ,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి, హైదరాబాద్ కలెక్టర్, జీహెచ్ ఎంసీ, హెచ్ఎండీఏ కమిషనర్లు అనంతరం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి 11 వ తేదీ పూలే విగ్రహావిష్కరణ ప్రారంభం పై ఏర్పాట్లు సమీక్ష నిర్వహించారు.. రెండు రోజుల ముందే విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. సభ ప్రాంగణం లో ఎవరికి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ ట్యాంక్ బండ్ పై మహాత్మాజ్యోతి బాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలు పెట్టుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి గారికి ,తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ల ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చింది.. ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా మార్చుకున్నాం.. జ్యోతిబాపులే సామాజిక న్యాయం కోసం ఎన్నో పోరాటాలు చేశారు, సావిత్రి బాయి పూలే మహిళలు చదువుకోవడం కోసం ఉద్యమించారు. ఇక్కడ దాదాపు 4 కోట్ల తో మహాత్మాజ్యోతిబాపులే, సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాం.. 11 వ తేదీన సాయంత్రం గౌరవ ముఖ్యమంత్రి గారిచేత ఈ పూలే విగ్రహాన్ని ప్రారంభించుకుంటున్నాం. విగ్రహాలు చూడగానే వారి జీవిత చరిత్ర ప్రజల్లో వారు చేసిన సంస్కరణలు సేవలు ఆలోచింపజేసేల విగ్రహాలు పెట్టుకుంటాం.. మహిళలు చదువుకోవాలని సావిత్రి బాయి పూలే కృషి చేశారు.. వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం కోసం మహాత్మా జ్యోతిబా పూలే పోరాటాలు చేశారు.. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైదరాబాద్ జిల్లా వాళ్ళు సమన్వయం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.. 11 వ తేదీ ఉదయం మీ గ్రామాల్లో జ్యోతి బాపూలే కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని సాయంత్రం సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.. జ్యోతి బాపులే సావిత్రి బాయి పూలే విగ్రహాలకు ఒక పక్కన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, మరో పక్కన మహనీయుడు బి ఆర్ అంబేద్కర్, ఇటువైపు ఆర్థిక సంస్కరణల నిపుణులు పీవీ నరసింహారావు గారి విగ్రహాలు ఉన్నాయి.. మహనీయులు ఉన్న ఈ ప్రాంతం నేటితరానికి వారి జీవిత చరిత్ర తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.. ఈ మార్గానికి పూలే మార్గ్ గా పెట్టాలని స్థానిక శాసన సభ్యులు దానం నాగేందర్ సూచించారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోతా..

## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

**- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం**

**- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**హైదరాబాద్,మార్చి31 వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసివి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

- **తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం**
- **మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**హైదరాబాద్,మార్చి31 వెలుతురు:**
పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ



కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 – 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

- **తక్షణమే సమస్య పరిష్కరించండి**
- **కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ**

**హైదరాబాద్,మార్చి31 వెలుతురు:**
హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు.





ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఒక్కసారిగా మారిన వాతావరణం

**- పలుచోట్ల వర్షం కురిసే అవకాశం ఉందని సూచన**

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**
తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎండలు, వర్షాలతో కూడిన భిన్నమైన వాతావరణం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. హైదరాబాద్ లో వర్షం అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం, బి.ఎన్.రెడ్డి నగర్, మీర్‌పేట్, బాలాపూర్, చంద్రాయణగుట్ట, ఎల్బీనగర్, సరూర్ నగర్, వనస్థలిపురం, హయత్ నగర్, ఉప్పల్,నాగోల్ ఏరియాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.మార్చి 31న ఉదయం నుంచే కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజాంబాద్, కరీంనగర్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఆకాశం మేఘావృతమై ఉండటంతో పగటిపూట కూడా చీకట్లు అలుముకున్నాయి. రాబోయే 4 రోజుల పాటు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగనుంది. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల



వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని చోట్ల వడగళ్ల వాన పడే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండకపోయినా గాలిలో తేమ పెరగనుంది. అయితే ఈ అకాల వర్షాలు అన్నదాతలకు కన్నీరు మిగిలిస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి పంట ఈదురు గాలుల వల్ల నేలపాలయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు చోట్ల మామిడి తోటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## స్టడీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**
మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని గ్రీన్ హిల్స్ కాలనీలో రాధా స్టడీహాల్‌ను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఇతర ముఖ్య నేతలతో కలిసి మంత్రి రిబ్బన్ కట్ చేసి ఈ స్టడీహాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... నగరంలోని రద్దీ ప్రాంతాల్లో విద్యార్థులకు చదువుకోవడానికి ప్రశాంతమైన వాతావరణం అవసరమని, అటువంటి చక్కని వసతులతో ఈ స్టడీహాల్‌ను అందుబాటులోకి తెచ్చిన నిర్వాహకులు రాధా రవి దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్టడీహాల్‌లోని వసతులను పరిశీలించిన మంత్రి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం, బస్ స్టాండ్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, విప్లవ వీరులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు మంత్రిలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

**- రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా**

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**
భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియా , అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది. రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను ప్రతిష్టించారు. ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ–మియాపూర్ ప్రధాన రహదారిపై హైడ్రా కీలక చర్యలు తీసుకుంది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు. ఈ ఆక్రమణల వల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అయితే, ఈ కూల్చివేతలు ఆకస్మికంగా కాకుండా, రెండు నెలల ముందే నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారమే నిర్వహించినట్లు హైడ్రా వెల్లడించింది. దీనితో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభించింది.ఘటకేసర్ పరిధిలోని అవుషాపూర్‌లో 1440 గజాల విలువైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించింది. ఒక లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమార్కులు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించారు.




సమాచారం అందుకున్న హైడ్రా బృందం వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ పార్కు స్థలమని బోర్డులు ఏర్పాటు చేసింది.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు


**- 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు**

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సంపాదకీయం..

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే



చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి.

నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్ధత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

## హర్మ్యూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

**- ఇక్కడి న ఉంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్**
**- ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్**




**టెహ్రాన్, మార్చి31( వెలుతురు):**
చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మ్యూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మ్యూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మ్యూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

## హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

**- ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు**

**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్‌ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్‌ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్‌ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

## నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షం

**- తడిసి ముద్దయిన వరి, పసుపు పంటలు**

**నిజామాబాద్, మార్చి31( వెలుతురు):**
జిల్లాలో సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు తెలుస్తోంది. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో వరి కోతలు చురుగ్గా సాగుతున్నాయి. చేతికి వచ్చిన ధాన్యాన్ని ఆరబోయగా తడిసి ముద్దవ్వడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కోటగిరి, పోతంగల్, బోధన్, ఎడపల్లి ధర్పల్లి, సిరికొండ మండలాల్లో కోతకు వచ్చిన వరి నేల వాలింది. జుక్కల్, బిచ్కుంద నిజాంసాగర్ మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అకాల వానలు పసుపు రైతులను ఇబ్బందికి గురిచేసింది. పసుపు అమ్మేందుకు వచ్చిన రైతులకు నష్టం వాటిల్లింది. ఒకట్రెండు రోజుల్లో పసుపును అమ్మేందుకు రైతులు సిద్ధమవుతుండగా పసుపు కుప్పలు వరద నీళ్లలో మునిగిపోయాయి. ఇదిలావుంటే ఇంకా కొన్నిచోట్ల పంటలు కోతకు రాలేదు. విద్యుత్ సరఫరా సరిగా ఉండడం లేదని పలువురు రైతులు వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. ఒకవైపు



రాత్రిపూట కరెంట్ సరఫరా చేస్తుండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతుంటే, మరో వైపు పగటిపూట లో వోల్టేజీ కారణంగా ప్రజలు సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఎండలు ముదిరిన తరుణంలో నిరంతర కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. గతంలో సుమారు 18 గంటల వరకు త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేసే వారు. అయితే, ఇప్పుడది 12 గంటల నుంచి 16 గంటల్లోపే పరిమితం కావడం, మరోవైపు సాంకేతిక కారణాల వల్ల సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండడం సాగుకు ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోతున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు కరెంట్ ఇస్తుండడంతో నిద్ర కరువవుతున్నదని చెబుతున్నారు.

## పాతబస్తీలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ

**- దాడిచేసి సీజ్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**
నగరంలో కలుషిత ఆహార పదార్థాల తయారీపై పోలీసులు మరోసారి కఠిన చర్యలు తీసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటెదాన్ పారిశ్రామిక ప్రాంతంలో నాసిరకం అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి విక్రయిస్తున్న కేంద్రంపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్ , హెచ్-ఫాస్ట్ బృందం సంయుక్తంగా ఆకస్మిక దాడి నిర్వహించింది. పక్కా సమాచారంతో పోలీసులు ఐడీఏలోని తయారీ సంస్థ పై దాడి చేశారు. ఈ సందర్భంగా హసన్ అలీ రూపానీ (55) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అబిడ్స్ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. తనిఖీల్లో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రంలో తీవ్ర అపరిశుభ్ర పరిస్థితులు వెలుగుచూశాయి. ప్లాస్టిక్ డబ్బాల్లో, పరిశుభ్రతకు విరుద్ధంగా పేస్ట్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నాణ్యత లేని అల్లం, వెల్లుల్లి తొక్కలను ఉపయోగించి పేస్ట్ తయారు చేస్తున్నట్లు వెల్లడైంది. పేస్ట్ తయారీలో ఎసిటిక్ యాసిడ్, గమ్ పౌడర్ వంటి రసాయనాలు కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. తయారు చేసిన పేస్ట్‌ను బహిరంగ ప్రదేశాల్లో



నిల్వ చేయడంతో దుమ్ము, ఈగలు వాలినట్లు పోలీసులు తెలిపారు. ఈ పేస్ట్‌ను హోల్‌సేల్ కిరాణా దుకాణాలు, క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో నిందితుడు చెలగాటం ఆడుతున్నాడని పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్ లేకుండానే లాభాపేక్షతో ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. దాడిలో సుమారు రూ.22 లక్షల విలువైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 4,032 కిలోల అల్లం-వెల్లుల్లి పేస్ట్, 6,000 కిలోల నాసిరకం వెల్లుల్లి, 210 కిలోల నాసిరకం అల్లం, వెల్లుల్లి పొట్టు సంచులు, 250 కిలోల ఉప్పు, ఎసిటిక్ యాసిడ్, గ్జాంతమ్ గమ్ పౌడర్, 5 గ్రైండింగ్ యంత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితుడిని, స్వాధీనం చేసిన సామగ్రిని తదుపరి విచారణ కోసం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

**- 8మంది మహిళా భక్తులు మృత్యువాత**

**పాట్నా, మార్చి31( వెలుతురు):**
బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం.ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో



మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

## ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**- నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక**




**ఒంటిమిట్ట, మార్చి31( వెలుతురు):**
ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు.

## రాష్ట్రంలో ముదరుతున్న ఎండలు

**- సాయంత్రాలు పలుచోట్ల వర్షాలు**

**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**



రాష్ట్రంలో ప్రస్తుతం భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. పగలంతా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉక్కపోత, వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. సాయంత్రం ఆకాశం మేఘాలు కమ్ముకొని ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తున్నది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన విడుదల చేసింది.సోమవారం ఎండలు మండిపోయి దాదాపు 30 జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. జగిత్యాల జిల్లా ఆరుట్లలో అత్యధికంగా 41.9 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం, మంచిర్యాల జిల్లా కాసీపేట, నల్లగొండ జిల్లా పెద్దవూర, నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొన్నది. వచ్చే 4 రోజులు ఉష్ణోగ్రతలు ఇలానే ఉంటాయని వివరించింది.

## మిర్యాలగూడ నియోజకవర్గ బీసీ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటనపై విచారణ జరిపించాలి.

### - బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని శ్రీనివాస నగర్లో నిర్వహిస్తున్న దామరచర్ల మండల బీసీ బాలికల గురుకుల పాఠశాలలో రెండవసారి భోజనం పెట్టమని అడిగినందుకు విద్యార్థుల పట్ల వ్యవహరించిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల కార్యదర్శి సైదులు గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ఎనిమిది మరియు తొమ్మిదవ తరగతికి చెందిన విద్యార్థులు రెండవసారి భోజనం అడిగితే వారిని అవమానకరంగా తిట్టడమే కాకుండా గంటసేపు మోకాళ్లపై నిలబెట్టినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీనిని విచారించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారులదేనని అన్నారు.

## సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాలు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** బీసీ సంఘాల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని ట్యాంక్ బండ్ ఐమాక్స్ థియేటర్ ఎదురుగా లేక్ వ్యూ పార్కు వద్ద ఏప్రిల్ 11వ తేదీన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని మరియు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాత్ముల విగ్రహాలు పెట్టడమే ఆ మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని అన్నారు. విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో ఏప్రిల్ 2న జరగబోయే శ్రీ మహా చండీ రుద్రయాగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మరియు గ్రామస్థులు.

## ప్రమాదవశాత్తు అగ్నికి అహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" కార్యాలయ గోదామును సందర్శించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 31:** 125 – గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో ఇటీవల విద్యుత్ షాక్ తో అగ్నికి ఆహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" గోదాము ఘటన స్థలిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సందర్శించి బాధితుడు, ఈవెంట్స్ నిర్వాహకుడు వన్మాల రాకేష్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అగ్నికి ఆహుతైన గోదాములోని ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ఆదుకుంటామన్నారు. బాధితుడిని పరామర్శించిన వారిలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చంద్రశేఖర్ గౌడ్, ఉపేందర్, ఆంజనేయులు, బోయిని మహేష్, సుంకరి శివ, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సంగమేష్, హమీద్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, జునైద్, శివా నాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణాలను పరిశీలించిన మంచాల ఎంపీడీవో అన్నారం బాల శంకర్ పంచాయతీ రాజ్ ఏఈ



**మంచాల వెలుతురు మార్చి 31:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటగా ఆరుట్ల గ్రామంలో రూపు దిద్దు కుంటున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ పైలట్ ప్రాజెక్టుగా వేగవంతంగా సాగుతున్న నిర్మాణ పనులను మంచాల ఎంపీడీవో అన్నారం బాల శంకర్ ఎంపీ ఓ ఉమాదేవి.పంచాయతీరాజ్ ఏఈ పాఠశాల ప్రధానఉపాధ్యాయ దుసిద్ధగొని గిరిధర్ గౌడ్ పరిశీలించారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు పున్నంరాము జీ ఎం పిఎస్ సెక్రటరీ బైకని మహేందర్ యాదవ్ కంప్యూటర్ ఆపరేటర్ నరేందర్ పటేల్ చెరువుతండా బండ లేమూర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు గోవర్దన్ పాండురంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైద్య, ఆరోగ్య శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం







**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** హైదరాబాద్ జిల్లా పరిధిలోని హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధి ప్రాంతాలలో ఇటీవలి కాలంలో అగ్ని ప్రమాదాలు తరచుగా సంభవిస్తున్న నేపథ్యంల, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మంగళవారం రోజున జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఒక సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి సమక్షంలో కార్పొరేట్ ఆసుపత్రులు , ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీ వెంకన్న గారు మరియు వారి బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రుల్లో పాటించాల్సిన అగ్ని భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే అగ్ని ప్రమాదం సంభవించినపుడు ప్రాణాపాయం లేకుండా రోగులు మరియు సిబ్బందిని సురక్షితంగా ఎలా బయటకు తీసుకురావాలో విపులంగా వివరించారు. అదేవిధంగా, వివిధ రకాల ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, వాటి వినియోగ విధానం, హై రైజ్ భవనాల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, ఆసుపత్రులలో అత్యవసర నిర్గమ మార్గాలు (Emergency EIits), ఫైర్ అలారం వ్యవస్థలు, ఫైర్ డ్రిల్స్ నిర్వహణ వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి గారు మాట్లాడుతూ, ప్రతి ఆసుపత్రి యాజమాన్యం అగ్ని భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, సిబ్బందికి తరచుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారులి లాల్. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రులలో అగ్ని భద్రతపై అవగాహన పెంపొందించడం తో పాటు, భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలను నివారించడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. జె. వెంకటి గారి సమక్షంలో కార్పొరేట్ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, మెడికల్ డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీ వెంకన్న గారు మరియు వారి బృందం పాల్గొని ఆసుపత్రుల్లో పాటించాల్సిన అగ్ని భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వినియోగ విధానం, హై రైజ్ భవనాల్లో తీసుకోవాల్సిన భద్రతా ప్రమాణాలు వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా, Clinical Establishments Act, PCPNDT Act, MTP Act, బయోమెడికల్ వ్యస్ట్ మేనేజ్‌మెంట్, Aarogyasri Scheme, ABHA Card మరియు Ayushman Bharat వంటి చట్టాలు మరియు పథకాలపై సమగ్ర వివరణ ఇవ్వబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. జె. వెంకటి గారు మాట్లాడుతూ రోగి భద్రత మరియు అగ్ని భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి ఆసుపత్రుల్లో లీగల్ డాక్యుమెంట్లు, లైసెన్సులు సక్రమంగా నిర్వహించాలి రోగుల హక్కులు, బాధ్యతలు, టారిఫ్ జాబితా (రెండు భాషల్లో), కన్సల్టెంట్ డాక్టర్ల పేర్లు, సేవల పరిధి, అత్యవసర నంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలి సెల్లార్‌లను కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలి అని సూచించారు. నోటిఫై యబుల్ వ్యాధులు (TB, HIV వంటి), అలాగే సంక్రమణ మరియు అసంక్రమణ వ్యాధుల వివరాలను ప్రతి నెలా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖకు తప్పనిసరిగా నివేదించాలన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లు కూడా తమ రిపోర్టులను సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణలో పెరుగుతున్న సిజేరియన్ డెలివరీలను తగ్గించేందుకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అవసరం లేని సిజేరియన్‌లపై డిప్యూటీ డీఎంహెచ్‌ఓల ద్వారా ఆడిట్ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనధికారిక క్లినిక్‌లపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే (224) క్లినిక్‌లపై రూ.50,000 చొప్పున జరిమానాలు విధించబడినట్లు, ఇంకా ఉన్న వాటిపై మళ్లీ సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, Ayushman Bharat కింద అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు నమోదు కావాలని, బయోమెడికల్ వ్యస్ట్‌ను నిబంధనల ప్రకారం శాస్త్రీయంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డా. జయశ్రీ గారు (Addl.DMHO) PCPNDT Act, C`Section Audit,



MTP Act, నోటిఫైయబుల్ వ్యాధులు మరియు రికార్డుల సమర్పణపై వివరించారు డా. ఆశ్రిత రెడ్డి గారు (Programme Officer) Clinical Establishments Act పై అవగాహన కల్పించారు శ్రీమతి విద్యుల్లత గారు (Pollution Control Board) బయోమెడికల్ వ్యస్ట్ నిర్వహణపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు శ్రీ మొహమ్మద్ పాషా గారు (Aarogyasri) Aarogyasri Scheme, Ayushman Bharat, ABHA Card పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో శ్రీ. జి. వెంకటేశ్వర్లు (Health Education Ê EItension Officer), అన్ని ప్రోగ్రామ్ అధికారులు, డిప్యూటీ.డీ.ఎం.హెచ్.ఓలు, హైదరాబాద్ జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు మరియు మెడికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆసుపత్రుల యాజమాన్యాలకు చట్టపరమైన అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజా ఆరోగ్య పరిరక్షణలో వారి బాధ్యతలను గుర్తు చేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి గారు తెలిపారు.

## లబ్ధిదారులకు (CMRF) చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 31:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు జవీ=ఖీ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసులు విజయ ఏనుగుల కి రూ.19,000/-, బాచుపల్లి వాసులు, వాసుదేవ రెడ్డి పోలీస్ కి రూ. 60,000/- , రాజేశ్వర్ రెడ్డి అడ్డు కి రూ. 60,000/- , పోచారం కీర్తి కి రూ. 44,500/- , సూరారం వాసులు యలం వినోదా కి రూ. 60,000/-. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీత రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురునానక్ కళాశాలలో ట్రాఫిక్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 31:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసు అధికారులు గురునానక్ కళాశాలలో ట్రాఫిక్ మ రియు రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమానికి శివమ్ ఉపాధ్యాయ డీసీపీ ట్రాఫిక్ ఫ్యూచర్ సిటీ.సిహెచ్ జితేందర్ రెడ్డి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పీఎస్ ఎం.మహేంద ర్ రెడ్డి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇబ్రహీంపట్నంపీఎస్ అలాగేకాలేజ్ మేనేజ్‌మెంట్ సిబ్బంది డ్రైవర్లుఆటో డ్రైవ ర్లు మరియువిద్యార్థులు హాజరయ్యారు కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్ గారు ట్రాఫిక్ నియమాలు మరియు రో డ్డు భద్రతపై అవగాహన కల్పించారు విద్యార్థులు దేశభవిష్యత్తు కావడంతో ట్రాఫిక్ నియమాలను కచ్చితం గా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అధిక వేగం వ ద్దని సూచించా రుఅలాగే డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి సు రక్షిత దూరం పాటించాలి ఇతర రోడ్డు వినియోగదారుల తప్పులను ముందుగానే అంచనావేసి జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు వివరించిన ముఖ్యాంశాలు: హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరి రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకూడదు రెండుచక్రాల వాహనాలపై ముగ్గురు ప్రయాణించకూడదు మద్యం సేవించి వా హనం నడపకూడదు డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదు ఆటోడ్రైవర్లు అధిక ప్ర యాణికులను ఎక్కించకూడదుసురక్షిత దూరం పాటిస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలిప్రజలు పోలీసులకు సహకరించి రోడ్డుభద్రతను అందరూకలసి పాటించాలని సూచించారు కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు కానిస్టేబుళ్లు పోలీస్ అధికారులు డ్రైవర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## రంగారెడ్డి జిల్లా లోని 22 సెంటర్‌లలో హెచ్ పి వి హ్యూమన్ పాపిలో వైరస్ వ్యాక్సిన్ ప్రారంభం





**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 31:** హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు హెచ్ పి వి అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనది .ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినది .జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి కోరారు

## ఆర్థిక సాయం అందజేత



**మోత్కూర్, మార్చి 31,(వెలుతురు న్యూస్ ):** మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన2009-2010 ఎస్.ఎస్.సీ. బ్యాచ్ స్నేహితురాలు మహాలక్ష్మీ తల్లిదండ్రులు జినుకల చంద్రయ్య, వీరమల్లమ్మ మృతి చెందగా తోటి స్నేహితులు అండగా నిలిచారు. మహాలక్ష్మి స్నేహితులు మంగళవారం తన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు తొంట నరేష్, ఎర్రనిపల్లి సందీప్, వంగూరి శ్రీకాంత్, బొడ్డు మహేష్, ముకెర్ల లక్ష్మణ్, వంగూరి మల్లేష్, బుశిపాక బుగ్గరాములు, మధన్ జోసెఫ్, మహ్మద్ గౌస్, ఎలుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామంలో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ పూజలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 31:**



మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానంలో బొడ్రాయి పదో వార్షికోత్సవం సందర్భంగా గణపతి పూజ,నవగ్రహ పూజ,మహాన్యాస రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాలలో పాల్గొని,భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటిఉపేంద్ర రవీందర్ రెడ్డి ,ఉప సర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్,శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు రమేష్,శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ అప్పం రామేశ్వరం,మాజీ ఎంపిటిసి బడుగు రమేష్,పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్లా శ్రీనివాస్,పార్వతీ పరమేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు బలుగూరి లింగస్వామి, కొంగరి జంగయ్య,సింగం నరసింహ, సంగిశెట్టి గణేష్,దంతూరి యాదగిరి, మామిడి చందన,వార్డు సభ్యులు పున్న వెంకటేశం,గాదె యాదయ్య, సంగిశెట్టి మహేష్,గుంటోజు కృష్ణమాచారి,కంకల అర్చన, పగుడాల లక్ష్మి,గాదె శంకరయ్య, జెల్లా సూర్యకళ,నాయకులు అప్పం గోయల్,పున్న అమరేందర్, జెల్ల.శ్రీనాథం,కొంగరి బాలరాజు,ఎలె నరసింహ,జెల్ల లక్ష్మీనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు అప్పం రాములు,పృథ్వీరాజు, గోపాలచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## విపంచి ఫౌండేషన్ వారి చేయూత

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 31:**



గ్రామం వెల్లంకి ప్రాథమిక పాఠశాల లో విపంచి ఫౌండేషన్ వారి సహకారంతో గురుకుల పాఠశాలలో సీటు పొందిన విద్యార్థులకు అభినందన సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇడెం రాధ శ్రీనివాస్ మరియు, విపంచి చైర్మన్ ఎనుమల శ్రీనివాస్ , సలహాదారు నాగభూషణం ఏ ఏ పీ సి చైర్ పర్సన్ పులగం సులోచన , గ్రామ ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ రావడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. అదేవిధంగా విపంచి ఫౌండేషన్ వారు అందించిన చేయూత ను అభినందించడం జరిగింది. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి , విద్యార్థుల భావి భవిష్యత్తుకు సహాయ సహకారాలు అందించిన విపంచి ఫౌండేషన్ బాధ్యులు అనుమల శ్రీనివాస్ ని , సలహాదారు నాగభూషణ్ ని,విపంచి ఫౌండేషన్ గ్రామ బాధ్యులు నకిరేకంటి సతీష్ ని పాఠశాల అభివృద్ధి దాతలు ఇడెం శ్రీనివాస్ , సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్ సత్కరించడం జరిగింది. అదేవిధంగా గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ , సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి , ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కోసనం మాధవి, నకిరేకంటి అశ్విని, రాజేశ్వరి తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా దూడల బిక్షం గౌడ్

**చౌటుప్పల్ వెలుతురు మార్చి 31:**



నన్ను భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రా రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు అందుకు సహకరించిన రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి గారికి, నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గారికి మరియు వివిధ స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తూ నాకు సహకరిస్తున్న రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు భారతీయ జనతా పార్టీలో గత 38 సంవత్సరాల నుండి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అన్ని బాధ్యతలు నిర్వహించిన నాకు నేడు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు మరింత బాధ్యత పెరిగి పార్టీలో నాకున్న సమయాన్ని కేటాయించి క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయుటకు శక్తివంచను లేకుండా కృషి చేస్తానని ఏ ప్రాంతంలోనైనా పార్టీ ఇచ్చిన బాధ్యతలు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నానని తెలియజేసుకుంటూ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ అవినీతిపై కార్యక్రమాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అందించే సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తూ మరియు స్థానిక అధికార పార్టీ నాయకులు ఎలాంటి బాధ్యతలు లేకుండా తమ తమ ప్రదేశాలలో ఉన్న వివిధ స్థాయిలోని అధికారులను బెదిరిస్తున్న విషయాన్ని ఎండగడతానని పత్రికా ముఖంగా తెలియజేసుకుంటున్నాను, ఈ దేశానికి బిజెపి ఎంత అవసరం ఉన్నదో తెలిసింది, తెలంగాణ రాష్ట్రానికి కూడా భారతీయ జనతా పార్టీ పరిపాలన కచ్చితంగా అవసరం, దేశంలో నేడు ఉన్న పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో లేనట్లయితే దేశానికి ఎలాంటి ప్రమాదం ఉండేదో ప్రతి ఒక్కరు తెలుసుకున్నారు ప్రతి ఒక్క విద్యావంతులు బిజెపిలో చేరి దేశం కోసం ధర్మం కోసం భవిష్యత్తు తరాలకు బాటలు వేయుటకు బిజెపిలో చేరాలని కోరుచున్నాను అట్టడుగున ఉన్న గ్రామీణ ప్రాంత క్షేత్రస్థాయి నాయకునికి కూడా ఉన్నత స్థాయి బాధ్యతలు వచ్చే అవకాశం ఒక భారతీయ జనతా పార్టీలే ఉంటుంది, ప్రజలకు సేవ చేసే అవకాశం ఒక్క భారతీయ జనతా పార్టీలనే ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ బిజెపిలో చేరి అవినీతి లేని పాలనతో భవిష్యత్తు తరాలకు బాటలు వేద్దాం, బిజెపిని బలోపేతం చేద్దామని పత్రికాముఖంగా తెలియజేసుకుంటున్నాను దూడల బిక్షం గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి తెలంగాణ.

## పేద కుటుంబాలకు ఆసరాగా నిలిచినా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్

**- నిత్యవసర సరుకులు పంపిణీ**





**ఖమ్మం వెలుతురు మార్చి 31:**

ఖమ్మం అర్బన్ మండలం, కైకొండాయిగూడెం,1వ డివిజన్ లో నివాసముంటున్న బోడ నాగేశ్వరరావు (చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించడంతో అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అనే స్ఫూర్తి తో సేవలు అందిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్, ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్, మల్లు భరత్, రాగం పండు, వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలి.

**- బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నకరికంటి మొగులయ్య**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 31:**

రాష్ట్రంలో నియోజకవర్గాల పునరుద్ధరణ లో భాగంగా రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను గతంలో నియోజకవర్గం గా ఉన్న రామన్నపేట యధావిధిగా కొనసాగించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. రామన్నపేట మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రాంతం ఇట్టి విషయంపై అతి త్వరలో ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలవనున్నాము.


## మోత్కూర్ మున్సిపాలిటీ 10వ వార్డు వీదులలో మట్టి పోయించిన కౌన్సిలర్ నల్ల మధు

**మోత్కూర్, మార్చి 31,(వెలుతురు న్యూస్ ):**



మోత్కూర్ మున్సిపాలిటీ 10 వ వార్డు డాబంగ్లా, యాదవ కాలనీ, గవర్నమెంట్ హాస్పిటల్, యాదవ కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాలలో గుంటల మయమైన వీదులలో వార్డు కౌన్సిలర్ నల్ల మధు మట్టి పోయించారు. వర్షాకాలంలో చిన్న చిన్న వర్షాలకే వీదులు నీటి మయమై ఇబ్బంది పడుతున్న ప్రజలు మట్టి పోయించడం తో హర్షం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ వెంట వార్డు ఆఫీసర్ మహేష్, స్థానిక నాయకులు ఉన్నారు.

## ఆదర్శ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ ఉద్యోగ విరమణ








**వెలుతురు దండు మల్కాపురం (చౌటుప్పల్ మండలం) మార్చి 31:**

వేల మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన లక్ష్మీ తనూజ ఆదర్శ ప్రధానోపాధ్యాయురాలని చౌటుప్పల్ మండలం విద్యాధికారి గురువారావు అభినందించారు. చౌటుప్పల మండలం దండు మల్కాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ ( ఎఫ్ ఏ సి ) ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం నిర్వహించిన సన్మాన అభినందన సభలో ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయురాలిగా 43 ఏళ్ల పాటు సేవలందించి, వేల మంది విద్యార్థులను తీర్చిదిద్ది, తెలుగు భాష సంరక్షణ కోసం కృషిచేసిన లక్ష్మీ తనూజ ఆదర్శప్రాయురాలని కొనియాడారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో సన్మాన పత్రం సమర్పించి ఘనంగా సన్మానించారు. మాజీ ఎంఈఓ బోనగిరి రాములు, మండలంలోని అన్ని జెడ్పి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు, లక్ష్మీ తనూజ బంధుమిత్రులు పాల్గొని ఆమెను సన్మానించారు. పాఠశాల విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## రామన్నపేటలో విచ్చలవిడిగా నకిలీ సిగరెట్ల దందా

**- అసలు బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరెట్ ప్యాకెట్లు**

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 31:**






మండలంలో గత కొంతకాలంగా అనుమతి లేని, నాణ్యతలేని నకిలీ సిగరెట్లు విచ్చలవిడిగా మార్కెట్లో చలామణి అవుతున్నాయి. కొన్ని అసాంఘిక శక్తులు అసలు బ్రాండ్ల పేరుతో నకిలీ ప్యాకెట్లను మార్కెట్లోకి తెచ్చి ప్రజల ఆరోగ్యంతో చెలగాటంఆడుతున్నాయి.ఈ నకిలీ సిగరెట్లలో వాడే పొగాకు మరియు ఇతర రసాయనాలు ప్రమాదకరమైనవి వీటిని తాగడం వల్ల ఊపిరితిత్తులు మరియు ఇతర అవయవాలకు తీవ్ర హాని కలిగే అవకాశం ఉందని నిపుణులు, హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువత ఈ తక్కువ ధరల నకిలీ ఉత్పత్తులకు ఆకర్షితులై అనారోగ్యాల సమస్యలతో ఇబ్బందులు, పడుతున్నారు.ఈ నకిలీ ఉత్పత్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు సిగరెట్ కాల్చడమే ఆరోగ్యానికి హానికరం అంటే అందులోను నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తుంటే వాటిలో అసలేదో,నకిలీ ఏదో తెలియకుండానే ప్రజలు కొనడం మూలాన తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి అక్రమ వ్యాపారాలు అరికట్టడంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. మార్కెట్లో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలోని కిరాణా దుకాణాలు మరియు ఇతర విక్రయ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి నకిలీ సిగరెట్ల విక్రయాలను అరికట్టాలని, అంతేకాకుండా మార్కెట్లో లభించే నకిలీ నిత్యవసర వస్తువులపైన కూడా ఒకసారి దృష్టి పెట్టి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారుల తీరుపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## గ్రీన్ హిల్స్ కాలనీలో 'రాధా స్టడీ హాల్స్' ఘన ప్రారంభం

### విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడే ఆధునిక సౌకర్యాలు

### మంత్రి గడ్డం వివేక్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, మార్చి 31వెలుతురు:**
ఈ.సి.ఐ.ఎల్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన "రాధా స్టడీ హాల్స్" ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించగా, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్టడీ హాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి స్టడీ హాల్స్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రశాంత వాతావరణం, సమగ్ర సౌకర్యాలు అవసరమని, అలాంటి అవసరాలను ఈ స్టడీ హాల్స్ తీర్చగలవని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవగలరని ఆకాంక్షించారు. మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ, యువతకు నాణ్యమైన విద్యా వనరులు అందుబాటులో ఉండడం కాలానుగుణ అవసరమని అన్నారు. విద్యాభివృద్ధి ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇలాంటి సదుపాయాలు యువతకు మరింత ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా స్టడీ హాల్స్‌లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను సందర్శించిన అతిథులు నిర్వాహకులను అభినందించారు. మొత్తానికి, గ్రీన్ హిల్స్ కాలనీలో ప్రారంభమైన ఈ "రాధా స్టడీ హాల్స్" విద్యార్థులకు ఉపయుక్తంగా మారి, వారి లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు "శ్రీ బండారి రాజిరెడ్డి కారిడార్"గా నామకరణం

### - జి.ఓ.ఎం.ఎస్.నెం.104పై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం



**ఉప్పల్, మార్చి 31:**
ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచే ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మితమవుతున్న ఎలివేటెడ్ కారిడార్‌కు "బండారి రాజిరెడ్డి కారిడార్"గా నామకరణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.104 పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ బండారి రాజిరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఈ నామకరణం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.బండారి రాజిరెడ్డి ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చూపిన అంకితభావం స్మరణీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కారిడార్‌కు ఆయన పేరు పెట్టడం ద్వారా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.అదేవిధంగా, ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ప్రాంతీయ రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుందని, ట్రాఫిక్ సమస్యలకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తుందని ఆయన అన్నారు. ఇది ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, అభివృద్ధి దిశగా నిరంతరం ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ర్యాలీ మార్గాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

### - శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 31**



ఏప్రిల్ 02న హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న శోభాయాత్ర మార్గం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐ ఏ ఎస్ జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐ పి ఎస్ మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు. ర్యాలీ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ సాగే రూట్ మ్యాప్‌ను పరిశీలించిన వారు, మార్గంలోని ప్రధాన కూడళ్ల ను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణ , బందోబస్తు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. అనంతరం ర్యాలీ నిర్వహణ ప్రతినిధులతో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వేడుకలను క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ,



పట్టణంలోని ముఖ్య మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు , సీసీటీవీల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా భక్తులు , నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్.హెచ్.ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్ , ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికుల భద్రతే లక్ష్యం

## - సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్





**సైబరాబాద్ వెలుతురు మార్చి 31:**
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు భీమాపై అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కొల్లూరు, నార్సింగి, గచ్చిబౌలి ప్రాంతాలకు చెందిన నిర్మాణ కార్మికుల ప్రతినిధి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేబర్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రావిడెంట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, కార్మికుల చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలు మరియు ఇన్సూరెన్స్ ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రాణహానిని అరికట్టవచ్చని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల విషయంలో లేదా ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపులో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో స్పష్టమైన నిబంధనలు, భద్రత చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై లేబర్ క్యాంపుల్లో తరచూ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు లేదా కేసులు జరిగినప్పుడు బాధితులతో సానుభూతితో వ్యవహరించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులకు కనీస వసతి సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రమాద బీమా, ఆరోగ్య పరీక్షా శిబిరాలు నిర్వహించి వారి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు చట్టపరమైన నిబంధనల అమలుపై పలు కీలక సూచనలు



చేశారు. కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించడం, ఆరోగ్య మరియు భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు. కార్మికుల జీతాలు సమయానికి చెల్లించడం, కనీస వేతనాలు అమలు చేయడం, ఇన్సూరెన్స్ సదుపాయాలు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రమాదాల సమయంలో వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్మిక చట్టాలను పూర్తిగా అమలు చేసి, ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే పరిశ్రమలు, లేబర్ క్యాంపుల్లో సీసీ కెమెరాలు, యాక్సెస్ కంట్రోల్ వంటి భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు సేఫ్టీ ట్రైనింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అదనంగా, లేబర్ క్యాంపుల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయడం, ప్రతి కార్మికుడి పూర్తి వివరాలను నమోదు చేసి భద్రపరచడం అవసరమని పేర్కొన్నారు. కార్మికులు పనికి వెళ్లే సమయంలో వారి పిల్లల కోసం స్టడీ సౌకర్యాలు కల్పించి, అవసరమైన మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు బాధ్యతాయుతంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పిఎఫ్ ప్రాంతీయ కమిషనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ఇపిఎఫ్ & ఎంపి చట్టం అమలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ చట్టం నిర్దిష్ట సంఖ్యకు పైగా ఉద్యోగులు ఉన్న సంస్థలకు వర్తిస్తుందని, ఒకసారి అమల్లోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సంఖ్య తగ్గినా కూడా కొనసాగుతుందని వివరించారు. నిర్దిష్ట వేతన పరిమితి వరకు ఉన్న ఉద్యోగులకు పీఎఫ్ సభ్యత్వం తప్పనిసరి అని, ఉద్యోగి అంటే సంస్థలో వేతనం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ చట్టం కింద ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, ఇన్సూరెన్స్ పథకాల ద్వారా ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రత కల్పించబడుతుందని చెప్పారు. అలాగే ప్రత్యేక పథకాల ద్వారా గతంలో నమోదు కాని ఉద్యోగులను స్వచ్ఛందంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికి ప్రోత్సాహకాలు అందించే పథకాలు కూడా అమల్లో ఉన్నాయని, వాటి ద్వారా ఉద్యోగులకు ఆర్థిక సహాయం లభిస్తుందని పేర్కొన్నారు. సంస్థలు ఉద్యోగుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, సమయానికి చెల్లింపులు చేయడంతో పాటు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో కార్మికుల హక్కులు, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల పూర్తి వివరాలు సేకరించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు తప్పనిసరిగా చెల్లించడంతో పాటు, అదనపు పని చేస్తే ఓవర్‌టైం వేతనం ఇవ్వాలని చెప్పారు. ప్రతి కార్మికుడి ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేసి, ప్రమాదాలు జరిగినప్పుడు వారికి సహాయం అందేలా చూడాలని తెలిపారు. అలాగే అన్ని కార్మికుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, రెగ్యులర్ మరియు తాత్కాలిక కార్మికుల వివరాలు కూడా తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ నియమాలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు వెంటనే సహాయం అందేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. సిఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ నిబంధనలు పాటించని నిర్మాణ సైట్లపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని సూచించారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలని, లేకపోతే కార్మికులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, శేర్లింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్, శేర్లింగంపల్లి అడిషనల్ డీసీపీ ఎం. ఉదయ్ రెడ్డి, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ దుర్గాప్రసాద్, పీఎఫ్ కమిషనర్ మనోజ్ కుమార్, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిఎంసి డిప్యూటీ కమిషనర్లు కృష్ణమోహన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల సేవలకు సెల్యూట్ - సైబరాబాద్ సీపీ





**సైబరాబాద్ వెలుతురు మార్చి 31:**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో ఈరోజు (31.03.2026) నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ, రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్ఐ కె. యాదయ్య (నందిగామ పోలీస్ స్టేషన్), ఎస్ఐ డి. చంద్రశేఖర్ (బాచుపల్లి పోలీస్ స్టేషన్), ఆర్ఎస్ఐ హెచ్. బాలకిషన్(సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్), ఏఆర్ఎస్ఐ పి. విష్ణు వర్ధన్ రెడ్డి(సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్), ఏఆర్‌హెచ్‌సీ పి. ధర్మరావు (సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్) ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్నారు. సైబరాబాద్ సీపీ



డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, పోలీసు సేవ అనేది సాధారణ ఉద్యోగం కాకుండా సమాజానికి అంకితభావంతో చేసే బాధ్యత అని తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది తమ సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రజల భద్రత కోసం వారు చేసిన కృషి, త్యాగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. అదేవిధంగా, పోలీసు అధికారుల విజయాల వెనుక వారి కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని అన్నారు. విధుల్లో ఉన్నప్పుడు కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుని అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం వారు కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో సుఖశాంతులు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ వెంకట్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం

### - డ్రగ్స్ రహిత కామారెడ్డి లక్ష్యంగా కట్టుదిట్టమైన చర్యలు

### - రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 31**
మంగళవారం నాడు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, వివిధ శాఖల అధికారులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన (చీజూ=ఐ), రోడ్డు భద్రత పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "డ్రగ్స్ రహిత కామారెడ్డి" లక్ష్య సాధనలో అన్ని ప్రభుత్వ విభాగాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం , అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు స్పష్టం చేశారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండేలా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు సోషల్ మీడియా వేదికల ద్వారా చిన్న వీడియోలు, రీల్స్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకు నిరంతరం కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు



సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సమాజంలోని ప్రతి కుటుంబం, విద్యాసంస్థలు సమిష్టిగా పనిచేసినప్పుడే మాదకద్రవ్యాల సమస్యను నిర్మూలించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై జిల్లా ఎస్పీ కీలక గణాంకాలను వెల్లడించారు. 2024లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 276 మంది మరణించగా, పోలీసులు , సంబంధిత శాఖలు తీసుకున్న చర్యల ఫలితంగా 2025లో ఆ సంఖ్య 225కి తగ్గిందని వివరించారు. మరణాల సంఖ్య తగ్గినప్పటికీ, భవిష్యత్తులో ప్రమాదాలను మరింత తగ్గించడం లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో జిల్లాలోని ఆర్ & బి, నేషనల్ హైవేస్ , పంచాయతీరాజ్ రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, ప్రమాదకర మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ రంగు చిప్స్ (రేడియం స్ట్రిప్స్) అమర్చాలని కలెక్టర్ , ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ జిల్లా , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భూమి సారం కాపాడాలంటే పంటల మార్పిడి చేయాలి

**- కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ పిలుపు...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 31:**

పంటల మార్పిడి విధానాన్ని అనుసరిస్తే రైతులు అధిక దిగుబడిని సాధించడమే కాకుండా భూమి సారాన్ని కూడా కాపాడుకోవచ్చని సంగారెడ్డి జిల్లా కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ అన్నారు. సోమవారం కోహిర్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతుల అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ప్రతి సారి ఒకే పంటను సాగు చేయడం వల్ల భూమి సారవంతం తగ్గిపోతుందని, దీని ప్రభావం పంట దిగుబడిపై పడుతుందని తెలిపారు. పంటల మార్పిడి విధానం వల్ల భూమిలోని పోషకాలు సమతుల్యంగా ఉండటంతో పాటు పంటలకు వచ్చే వ్యాధులు కూడా తగ్గుతాయని ఆయన వివరించారు. రైతులు పంటల సాగులో వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలను తప్పకుండా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తే రైతులకు ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని అన్నారు. కోహిర్ ప్రాంతంలో ప్రధానంగా చెరుకు, అల్లం, మొక్కజొన్న, కంది, ఆలుగడ్డ వంటి పంటలను సాగు చేస్తున్న రైతులు కాలానికి అనుగుణంగా పంటలను మారుస్తూ సాగు చేస్తే మంచి లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. సరైన సమయంలో సరైన పంటను ఎంపిక చేసుకుని పంటల మార్పిడి విధానాన్ని అమలు చేస్తే రైతులు ఆర్థికంగా బలపడతారని ఆయన తెలిపారు. రైతులకు పంటల మార్పిడి విధానం పై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో రైతులు తమ సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సమావేశం

**- అంటారనితనం నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి...**



**జహీరాబాద్ వెలుతురు, మార్చి 31:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని తూముకుంట గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ ఎం. కాశీనాథ్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆర్ఐ, ఎస్సీ వెల్ఫేర్ శాఖ అధికారులు, జీపీవో తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సమాజంలో ఇంకా కొనసాగుతున్న అంటారనితనాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించేలా భారత రాజ్యాంగం ప్రత్యేకంగా హామీ ఇచ్చిందని తెలిపారు. కులం, వర్గం పేరుతో వివక్ష చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్యా, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు వివరించారు. విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా చదివించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు తెలుసుకుని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలోకి జహీరాబాద్ నాయకుడికి అవకాశం

**- మొగుడంపల్లి మాజీ జడ్పిటిసి పట్లోల విజయ్ మోహన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితునిగా నియామకం...**

**- పార్టీ పట్ల నిబద్ధతకు గుర్తింపుగా బాధ్యతలు - స్థానిక నాయకుల హర్షం..**




**జహీరాబాద్ వెలుతురు మార్చి 31:**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితునిగా మొగుడంపల్లి మాజీ జడ్పిటిసి పట్లోల విజయ్ మోహన్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్న నాయకుడిగా ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేయగా, ఈ నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా పేరున్న పట్లోల విజయ్ మోహన్ రెడ్డికి ఈ పదవి దక్కడం పార్టీకి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు సంబరాలు నిర్వహించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ నియామకం వల్ల పార్టీకి మరింత ఉత్సాహం చేకూరుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్లోల విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేస్తానని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణే లక్ష్యం

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 31:**




రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ కాంపెయిన్-2026 ను రామన్నపేట మండలం లో గత వారం రోజుల నుండి సీఐ ఎన్. వెంకటేశ్వర్లు రామన్నపేట మరియు ఎస్సై డి. నాగరాజ్ రామన్నపేట నిర్వహించడం జరిగింది. వాహనదారులకు, ఆటో డ్రైవర్ లకు, ట్రాక్టర్ డ్రైవర్ లకు మరియు రామన్నపేట ట్రావెల్స్ యజమానులకు, రామన్నపేట లో రోడ్ సెఫ్టి గురించి అవగాహనా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహనా కార్యక్రమం లో ప్రజలు రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలి అని తప్పకుండ హేల్మెంట్ దరించి ఉండాలని అదే విదంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి మరియు ఇన్సురెన్స్ తప్పకుండ ఉండాలని ప్రజలకు తెలియజేసినారు, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మరియు మద్యం త్రాగి వాహనాలను నడపడం ప్రాణంతకం అని ప్రజలకు తెలియజేసినారు, మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని మరియు ఏవరైనా ఇచ్చినట్లయితే వారిపై చట్టప్రకారం చర్యలు తిసుకోనబడును. రోడ్డు ప్రమాదం వలన ఎంతో మంది వికలాంగులుగా మారుతున్నారని మరెందరో ప్రాణాలు కోల్పోయారని తెలియజేసినారు.

# నిరుపేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- రూ.18,35,500 విలువైన CMRF చెక్కులు పంపిణీ...**

**- మాజీ మంత్రి డా.ఏ.చంద్రశేఖర్ ఆదేశాలతో లబ్ధిదారులకు అందజేత...**





**జహీరాబాద్ వెలుతురు మార్చి 31:**

నిరుపేదలు అనారోగ్యానికి గురై భారీ వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) వారికి గొప్ప వరమని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా.ఏ.చంద్రశేఖర్ తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ.18,35,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన ఆదేశాల మేరకు స్థానిక నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలు అనారోగ్యానికి గురై స్వంతంగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న తర్వాత వచ్చిన బిల్లులను ప్రభుత్వానికి సమర్పిస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల పక్షాన పనిచేస్తోందని, ముఖ్యంగా పేద కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాలకల్, కోహిర్, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు వీరా రెడ్డి, రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సత్వర్ౖాూజా ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఇప్పేపల్లి మాజీ ౖాూజా ఛైర్మన్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు, శేఖర్, విష్ణు, ఫైజ్ తదితరులు పంపిణీ చేశారు. జవీ=ఖీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మాజీ మంత్రి డా.ఏ.చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం నిజంగా తమకు ఎంతో ఉపశమనం కలిగించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లబ్ధిదారుల పూర్తి వివరాలు:

లేతమామిడి తండా, ఔరంగ్‌నగర్ (మొగుడంపల్లి), మెటలకుంటా, మామిడిగి, హుస్సేల్లి, ముంగి, గంగ్వార్, సత్వర్, శేకపూర్, బర్దిపాడ్, హోతి(బి), హుగ్గెల్లి, పిచారగడి, కవేల్లి, సజ్జపూర్, మనియార్పల్లి, కోహిర్, కొల్లూరు, చిల్కేపల్లి, కమాలపల్లి, కృష్ణాపూర్, గుంటమర్పల్లి, శాంతినగర్ (జహీరాబాద్), రాంజోల్, అల్లిపూర్, గాంధీనగర్ (జహీరాబాద్), మానిక్ ప్రభు టెంపుల్ వీధి, మాచిరెడ్డి పల్లి, చిలేపల్లి తండా తదితర ప్రాంతాలకు చెందిన మొత్తం 40 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- కోహిర్‌లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ...**

**- "ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం"...**

**- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 31:**

పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని సంగారెడ్డి జిల్లా కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ అన్నారు. కోహిర్ పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తున్నామని, ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్న పేదల కలను ఈ ప్రభుత్వం నిజం చేసిందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు మాత్రమే చెప్పిందని, కానీ పేదలకు ఉపయోగపడే పనులు చేయలేదని ఆయన విమర్శించారు. మొదటి విడతలో స్థలం ఉన్న లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తోందని ఆయన వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శంషార్ అలీ, షాకీర్ అలీ, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షపాతి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**- మాదగోని రాజేష్ గౌడ్ రత్తిపల్లి మాజీ సర్పంచ్**

**మునుగోడు వెలుతురు మార్చి 31:**



సోమవారం రోజున జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ ప్రాంత ప్రధాన సమస్యలు అయినటువంటి సాగునీరు మరియు ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇతర సమస్యలపై అధికార పార్టీ ఎమ్మెల్యే అయినా కూడా ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించడం ఈ ప్రాంత ప్రజల పట్ల ..ప్రజల అవసరాల గురించి నిర్మొహమాటంగా సొంత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు ప్రతి పక్ష నాయకులు సైతం మా నాయకునికి జై కొట్టేలా ఇతర ఎమ్మెల్యేలకు మా నాయకుడు దిక్సూచిలా ఈ ప్రాంత ప్రజల పక్షాన నిరంతరం కోట్లాడుతున్న మా నాయకుణ్ణి చూసి ఈ ప్రాంతం గర్వపడుతుంది... కోమటిరెడ్డి అంటే కొండంత అండ అనే నినాదం పల్లెల్లో మార్మోగుతున్నది అని మాదగోని రాజేష్ గౌడ్ రత్తిపల్లి మాజీ సర్పంచ్ అన్నారు.

# వస్తాకొండూర్ లో ఘనంగా ముందస్తు బడిబాట కార్యక్రమం

**గుండాల మార్చి 31 (వెలుతురు):**




యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వాస్తాకొండూరు గ్రామంలో తేది 31 మంగళవారం రోజున 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూలకంటి నర్సిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ గ్రామంలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు ఇతర ప్రభుత్వ విద్యా సంస్థలు ,అయిన మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయం వైపు పోవడం వల్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వచ్చింది కానీ ఇప్పుడు పాఠశాల లో ఉపాధ్యాయులు అందుబాటులో వచ్చారని కావున విద్యార్థులు వ్యయ ప్రయాసలు పడి దూర ప్రాంతాల పాఠశాలలకు వెల్లి ఇబ్బందులు పడకుండా మన గ్రామం లో ఉన్న ఉన్నత పాఠశాల కు రావాలని కోరారు. ఆ మేరగా గ్రామస్థులు , తల్లిదండ్రులు నిర్ణయం తీసుకొని పాఠశాల కు విద్యార్థులను పంపాలని కోరారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంపాల రాజు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల లో ౣఖ+, ఖఖ+ లేకపోవడం వల్ల 3 సంవత్సరాల కే ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపడం జరుగుతుంది దాని వలన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం జరుగుతుంది. ప్రస్తుతం ప్రభుత్వం కూడ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ - ప్రైమరీ తరగతులను కొన్ని చోట్ల ప్రారంభించారు అదే విధంగా అన్ని పాఠశాలల్లో కూడా మొదలు చేసి 3 సంవత్సరాల కే విద్యార్థులను బడిలో చేర్చుకునే లా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఆ దిశగా మన ఊరు లో కూడా ప్రీ- ప్రైమరీ ఎడ్యుకేషన్ విధానం అమలులోకి చేసుకొని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే లా వారి తల్లిదండ్రులను ప్రోత్సహించడం కోసం గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని కోరారు గ్రామ సర్పంచ్ లింగాల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ వస్తాకొండూర్ గ్రామ పాఠశాల కు ఘనమైన చరిత్ర ఉందని చుట్టుపక్కల ఎన్నో గ్రామాల నుండి వందలది విద్యార్థులు వచ్చేవారని ఇప్పుడు పాఠశాల కనుమరుగు కాకుండా గ్రామ సర్పంచ్ గా నా వంతు కృషి, చేసి మరల ఈ పాఠశాల కు గత వైభవం తీసుకు రావడానికి గ్రామ ప్రజా ప్రతినిధులు, అందరం కలిసి విద్యార్థులు తల్లిదండ్రులను ఒప్పించి మన బడి కి పంపడం కోసం ఈ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు ఉప సర్పంచ్ పరుశురాములు మాట్లాడుతూ ఈ ఊరిలో కి జనగామ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల బస్సులు వస్తున్నాయని వాటిని అడ్డుకుని మా గ్రామ విద్యార్థులను మా జిల్లా లోని మా గ్రామ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను చేర్పించడానికి వారి తల్లిదండ్రులను కలిసి ఇతర జిల్లా లో చదవడం వలన రాబోయే జిల్లా స్థాయి ఉద్యోగ నియామకాల లో ఏర్పడే ఇబ్బందికర పరిస్థితుల ను వారికి తెలియజేస్తూ తప్పనిసరి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే దిశగా మేమంతా నడుము బిగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్, లింగాల బిక్షం గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు, దారా శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు పద్మ, రమ, రాజమణి, సునీత ,ఆశాకార్యకర్త రజిత , గ్రామస్తులు వీరమల్ల సోమన్న, రాజు , గనగాని వెంకన్న, సోమనారి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# దళిత ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం ...

***ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ , ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ***

**యాదగిరిగుట్ట , మార్చి 31 ( వెలుతురు )**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర్సింహ్మా స్వామి వారి దేవస్థానం లో గత కొన్ని నెలలుగా దళిత వర్గాల ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లు ఇవ్వడం లేదని ఇతర సామాజిక వర్గాల కు సంబంధించిన ప్రమోషన్ల ఆర్డర్ లు మాత్రం ఇస్తున్నారని తక్షణమే దళిత ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిటి బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ లు హెచ్చరించారు . ఈ మేరకు వారు మంగళవారం యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్ వంశపారంపర్య ధర్మకర్త నరసింహమూర్తిలను కలిసి విషయాన్ని వివరించారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు వివరాలు ఇలా ఉన్నాయి....కొందరు బీసీ కేటగిరి క్రింద ఉద్యోగం లో చేరి నేడు ఎస్సీ కేటగిరి క్రింద ప్రయోజనం పొందడం కోసం అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నా సమాచారం మా దృష్టికి వచ్చిందని ఈ అంశాల పై సమగ్ర విచారణ జరిపి నిజమైన అర్హతగల దళిత వర్గాల ఉద్యోగులకు ప్రమోషన్లు ఇప్పించాలని కోరుతు యాదగిరిగుట్ట దేవస్థానం ఎక్సుక్యూటివ్ ఆఫీసర్ భవాని శంకర్ ,యాదగిరిగుట్ట దేవస్థానం చైర్మన్ నరసింహ్మా మూర్తి లను దళిత సంఘాల ప్రతినిధులు కలసి విజ్ఞప్తి చేశాము. యాదగిరిగుట్ట దేవస్థానం లో దళిత వర్గాల ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కొందరు బీసీ ఉద్యోగుల క్రింద ఉద్యోగం లో చేరి ఎస్సీ కోట క్రింద ప్రయోజనాలు పొందే విధంగా మోసపూరిత విధానాలకు పాల్పడుతున్నారని మా దృష్టికి వచ్చిందని అన్నారు. తక్షణమే ఈ అంశాలపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేసి దళితవర్గ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కు ఈ అంశాలు తీసుకువెళ్లి న్యాయం చేసేదాకా ప్రత్యక్ష ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ, పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి గోపి నాగరాజు మాదిగ,సీనియర్ నాయకులు నేరేడు బాబు మాదిగ, రాంచంద్రం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### 100kv ట్రాన్స్ఫర్ ను ప్రారభించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ గడ్డం స్వప్న సోమా నర్సయ్య



**మోత్కూర్, మార్చి 31,(వెలుతురు న్యూస్ ):**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రం లో 8వ వార్డ్ అంగడి బజార్ లో 100kv ట్రాన్స్ఫర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ గడ్డం స్వప్న సోమా నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కమీషనర్ సతీష్,వార్డ్ కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి,9 వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్, 11 వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, AE ప్రభాకర్,ౣణ బాలు ఇతర విద్యుత్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

### రహదారులపై ప్రయాణించేటప్పుడు వాహనాలను జాగ్రత్తగా నడపాలి

**మోత్కూరు, మార్చి 31 (వెలుతురు న్యూస్ ):**



రహదారులపై వాహనాలను నడిపేటప్పుడు నెమ్మదిగా నడపాలని మోత్కూరు ఎస్. హెచ్.ఓ. సి.వెంకటేశ్వర్లు , ఎస్సై సతీష్ కుమార్ లు అన్నారు . మంగళవారం నాడు స్థానిక శ్రీకాంత్ చారి చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాద నివారణకు అరైవ్ మరియు అలైవ్ అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంను చేశారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

# చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

**- నలుగురు పోలీసులకు గాయాలు**



**విజయవాడ, మార్చి31( వెలుతురు):**
కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

# నగరంలో కల్తీ నూనె దందా

**- వాడేసిన నూనె ప్యాకెట్లలో నింపి అమ్మకం**

**- ముఠాను గుర్తించి పట్టుకున్న పోలీసులు**



**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**
హైదరాబాద్‌లో కల్తీ వంట నూనె దందా తీవ్ర కలకలం రేపుతోంది. హైటెక్ సిటీలో కల్తీ వంట నూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారం వెలుగులోకి వచ్చింది. హోటళ్లలో వాడిన వంటనూనెను కిలోకు రూ.20కు సేకరిస్తున్న ముఠా... దాన్ని వీధి వ్యాపారులకు రూ.70కు అమ్ముతున్నట్లు బయటపడింది. లాభాల కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ముఠా గుట్టు బయటపడింది. నాచారం ప్రాంతంలో శుద్ధి పేరుతో మళ్లీ ప్యాకెట్లలో నింపుతూ దందా చేస్తున్నట్లు గుర్తించారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన మాదాపూర్ పోలీసులు... కల్తీ నూనె సేకరిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేశారు. మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని రెస్టారెంట్ల నుంచి వాడిన నూనెను సేకరించి.. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఆటోలో వందల లీటర్లు తరలిస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 20 డబ్బాల్లో కల్తీ నూనెను గుర్తించారు. నిందితులు సరైన పత్రాలు చూపించలేక తప్పించుకునే ప్రయత్నం చేశారు. చివరకు వీధి వ్యాపారులకు కల్తీ వంట నూనెను అమ్ముతున్నట్లు పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు.

# హుండీ లెక్కింపులో చేతివాటం

**విజయవాడ, మార్చి31( వెలుతురు):**
ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులో సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. భక్తులు సమర్పించిన బంగారాన్ని దారి మళ్లించే ప్రయత్నం చేశారు. అసలైన బంగారాన్ని రోల్డ్ గోల్డ్‌గా మార్చేందుకు యత్నించారు. అనుమానంతో ట్రస్ట్ బోర్డు సభ్యులు తనిఖీలు చేయగా విషయం వెలుగుచూసింది. తనిఖీల్లో సిబ్బందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.1.25లక్షల విలువైన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులైన సిబ్బందికి ఉన్నతాధికారులు మెమోలు జారీ చేశారు. దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

# బాణాసంచా బాధితులకు పరామర్శ

**- మెరుగైన వైద్యం అందుతోందని మంత్రి కొల్లు వెల్లడి**



**అమరావతి, మార్చి31( వెలుతురు):**
కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో బాణసంచా ప్రమాద బాధితులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలవడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని డాక్టర్లకు సూచించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు. దీపావళి సమయంలో అక్రమ వ్యాపారం చేసిన వారి వద్ద స్వాధీనం చేసుకున్న టపాసులను తరలిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని మంత్రి తెలిపారు. ముగ్గురు కూడా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందుతోందని అన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం ఉదయం చల్లపల్లి పోలీస్ వాహనంలో పేలుడు సంభవించింది. దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులను పోలీసు వాహనంలో తరలిస్తుండగా ప్రమాదం జరిగింది. వాహనంలోని టపాసులు ఒక్కసారిగా పేలడంతో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఎస్సై సహా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

# ప్రేమించి పెళ్లి..కుటుంబ తగాదాలతో ఆత్మహత్య

**- యువకుడు మృతి...ఆస్పత్రిలో యువతి**

**సిద్దిపేట, మార్చి31( వెలుతురు):**
ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడింది. పెద్దలకు చెప్పకుండా నామమాత్రంగా పెళ్లి చేసుకున్నారు. వేర్వేరు సామాజికవర్గాలు కావడంతో పెద్దలు అంగీకరించలేదు. ప్రియుడి సోదరి వివాహం పేరు చెప్పి వారిని దూరంగా ఉంచారు. దీంతో మనస్తాపం చెందిన యువతి ఆత్మహత్యాయత్నం చేసింది. పెద్దలు ఇద్దరినీ కలవనివ్వడం లేదని ప్రియుడు ఆత్మహత్యాయత్నం చేయగా, ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ అతను మృతి చెందాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ముస్త్యాలకు చెందిన అనుముల రాకేశ్(30) కారు డ్రైవర్. అదేగ్రామానికి చెందిన ఓ యువతి హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. కొంతకాలంగా వీరు ప్రేమించుకున్నారు. రహస్యంగా నామమాత్రపు పెళ్లి చేసుకున్నారు. తీరా విషయం బయటకు పొక్కడంతో రాకేశ్ కుటుంబీకులు ససేమిరా అన్నారు. అతడి సోదరి వివాహం చేసేంత వరకు కొంతకాలం గడువు కావాలని, పెద్దలసమక్షంలో వివాహం జరుపుతామని హామీ ఇవ్వడంతో ఇరువురు వేర్వేరుగా ఉంటున్నారు. రోజులు గడుస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆస్పత్రిలో ఆమె కోలుకుంది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రాకేశ్‌తో పాటు అతడి కుటుంబీకులను విచారించారు. మనోవేదనకు గురైన రాకేశ్ పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆరోగ్యపరిస్థితి క్షీణించడంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. రహస్యంగా పెళ్లి చేసుకున్నట్లు ఇరువురూ తెలిపారని, రాకేశ్ తల్లిదండ్రుల నిరాకరణతో ప్రేయసి ఇటీవల ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని, ఈవిషయమై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతి

**- హైదరాబాద్‌లో భారీగా శోభాయాత్ర**

**- సమీక్షించిన వివిధ శాఖల అధికారులు**

**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**
ఏప్రిల్ 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా 'వీర హనుమాన్ విజయ యాత్ర' నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గత 22 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ భారీ శోభాయాత్ర.. ఈ ఏడాది కూడా కర్మన్ ఘాట్ నుండి ప్రారంభమై గౌలిగూడ రామ్ మందిరం చేరుకుంటుంది. అక్కడి నుండి సికింద్రాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ భారీ యాత్రను పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, వీహెచ్‌పీ / భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు. యాత్ర సాగే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం అధికారులు గౌలిగూడ రామ్ మందిరం నుండి అఫ్జల్ గంజ్ మీదుగా తాడ్ బండ్ వరకు రూట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, క్షేత్రస్థాయి



పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్, పలు హిందూ సంఘాల నాయకులు పోలీసులకు కొన్ని ముఖ్యమైన విజ్ఞప్తులు చేశారు. గతంలో అబిడ్స్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి యాత్రకు ఆటంకం కలిగించారని, ఈసారి అలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అలాగే యాత్ర ముగిసే వరకు ఏర్పాటు చేసిన కాషాయ జెండాలను, అలంకరణలను తొలగించవద్దని విన్నవించారు. గణేశ్ ఉత్సవాల తరహాలోనే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా పండుగ వాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని అధికారులను కోరారు.

# జగన్ క్రిమినల్ క్రెడిట్‌ను ఎవరూ కొట్టేయలేరు

**- అభివృద్ధిని ఓర్వలేకనే ప్రభుత్వంపై జగన్ విమర్శలు**

**- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**

**అమరావతి, మార్చి31( వెలుతురు):**
జగన్ క్రిమినల్, దోపిడీ విధ్వంసాల క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలేరని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. తన ఐదేళ్ల పాలనలో చేసింది చెప్పుకునేందుకు ఏమీ లేక చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధిని క్రెడిట్ చోరీ చేసేందుకు జగన్ యత్నిస్తున్నారని విమర్శించారు. జగన్ అబద్ధాలకు విస్తృత ప్రచారం కల్పించేందుకు ఆయన సైకో బ్యాచ్ పరితపిస్తోందని మంత్రి అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో చంద్రబాబు చరిత్రకారుడిగా గుర్తుండిపోతే.. జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. జగన్ అవినీతి క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలేరంటూ మంత్రి ఎద్దేవా చేశారు. కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేయలేని క్రెడిట్ జగన్‌దేనని అన్నారు. రాష్ట్రానికి విధ్వంసకారుడు, దోపిడీదారుడనే క్రెడిట్ జగన్‌కు మాత్రమే సొంతమన్నారు. సొంత బాబాయ్‌ను హత్యచేసి పిన్నమ్మ తాళిబొట్టు తెంచిన కేసులో జగన్ ఆడిన డ్రామాల క్రెడిట్ కూడా ఎవరూ చోరీ చేయలేరని చెప్పారు. కన్నతల్లి, సొంత చెల్లిని రోడ్డున పడేసిన క్రెడిట్ ఎవ్వరూ




కోరుకోరు కూడా అని వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్, సాండ్, మైన్, వైన్, గంజాయ్ వంటి క్రెడిట్‌లతో యువత సహా ఎందరో జీవితాలను జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. దుర్మార్గమైన ఆలోచనలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. 151స్థానాలు వచ్చిన పార్టీని 11కు దిగజార్చిన క్రెడిట్ ఒక్క జగన్‌ది మాత్రమేనంటూ మంత్రి విమర్శించారు. అమరావతి తీర్మానంపై సమాధానం చెప్పలేక, కుటిల రాజకీయాలకు పాల్పడుతున్న వైసీపీ నేతలకు ఇక పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. వైసీపీ భవిష్యత్తు ఇక అంధకారమే అని అన్నారు. కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ వైసీపీ పన్నే కుట్రలు ఇక పారవన్నారు.

# 31వ రోజుకు చేరుకున్న ఇరాన్ యుద్ధం

**- సెకనుకు సుమారు 9.8 లక్షలు ఖర్చు చేస్తున్న అమెరికా**

**న్యూఢిల్లీ, మార్చి31( వెలుతురు):**
ఇరాన్‌పై అమెరికా భీకరంగా దాడి చేస్తూ..విధ్వంసకర పేలుడు పదార్థాలు, క్షిపణులను ఆ దేశం వినియోగిస్తున్నది. చాలా ఖరీదైన ఆ ఆయుధాల వల్ల.. అమెరికా అనూహ్య రీతిలో యుద్ధం కోసం ఖర్చు చేస్తున్నది. ఇరాన్ వార్ కోసం అమెరికా ఖర్చు చేస్తున్న గణాంకాలను పరిశీలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఇరాన్ వార్ కోసం ప్రతి సెకనుకు అమెరికా సుమారు 9.8 లక్షలు అంటే 10వేల డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం యుద్ధం 31వ రోజుకు చేరుకున్నది. అమెరికా పన్నుదారులకు చెందిన సుమారు 2.63 లక్షల కోట్లు ఇప్పటి వరకు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. స్టాక్ హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఈ విషయాన్ని చెప్పారు. ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన యుద్ధం ప్రస్తుతం భీకర స్థాయికి చేరుకున్నది. ఈ యుద్ధం కోసం ప్రతి రోజు అమెరికా ప్రభుత్వం దాదాపు 8455 కోట్లు(890 మిలియన్ల డాలర్లు) ఖర్చు చేస్తున్నది. పేలుడు పదార్థాలు, ఎయిర్ ఆపరేషన్స్, నేవీ డిఎ÷-లాయ్‌మెంట్, మిస్సైల్ డిఫెన్స్, ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్‌తో అన్ని ఖర్చులు లెక్కేస్తున్నారు. ఎస్ఐపీఆర్ఐ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మునిషన్స్, మిస్సైళ్లకు ఎక్కువ ఖర్చు అవుతోంది. ప్రతి రోజు వాటి కోసం సుమారు 3040 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అంటే మొత్తం ఖర్చులో అది 36 శాతంగా ఉంది. తోమాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లు, జేడీఏఎం బాంబులు, ప్రిసిషన్ గైడెడ్ బాంబులు ఉన్నాయి. వైమానిక ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 2327.5 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రోజు వారి ఖర్చులో ఇది 27.5 శాతంగా ఉంది. నౌకాదళ ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 1475 కోట్లు



ఖర్చు చేస్తున్నారు. యుద్ధ నౌకల మోహరింపు, డెస్ట్రాయర్లు, సబ్‌మెరైన్లు ఈ జాబితాలో ఉన్నాయి. మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ థాడ్, పాట్రియాట్, ఏజిష్ బీఎండీ కోసం ప్రతి రోజు సుమారు 902 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది రోజువారీ ఖర్చులో 11 శాతంగా ఉన్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. ఇంటెలిజెన్స్, సైబర్ ఆపరేషన్స్ కోసం 427 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఐఎస్ఆర్ ఎ÷-లాట్‌ఫామ్స్, శాటిలైట్ ఇమేజ్‌లు, సైబర్ ఆపరేషన్స్ దీంట్లో ఉన్నాయి. పర్సనల్, లాజిస్టిక్స్ కోసం ప్రతి రోజు 285 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధం ఖర్చు మితిమీరిన నేపథ్యంలో.. ఈ అంశంపై గల్ఫ్ దేశాలతో అమెరికా చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. యుద్ధ ఖర్చుల్లో గల్ఫ్ దేశాల సహాయాన్ని అమెరికా కోరే అవకాశాలు ఉన్నాయి. 1990లో జరిగిన గల్ఫ్ వార్ సమయంలో జపాన్, జర్మనీ దేశాలు అమెరికాకు సాయం చేశాయి. ప్రస్తుతం తమకు నష్ట పరిహారం చెల్లించాలని ఇరాన్ కూడా డిమాండ్ చేస్తున్నది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలను అమెరికా సాయం కోరే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

# టపాసులు పేలుడు ఘటనపై మంత్రి వాసశెట్టి దిగ్భ్రాంతి

**- ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి**

**అమరావతి, మార్చి31( వెలుతురు):**
కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన టపాసులు పేలిన ఘటనపై ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి గల కారణాలను తక్షణమే తెలుసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని మంత్రి ఆదేశించారు. సీజ్ చేసిన పేలుడు పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిపై సమీక్షించారు. ప్రమాదానికి గురైన ప్రాంగణంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో ఎలాంటి భయం అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా ఎస్పీతో మంత్రి వాసంశెట్టి సుభాశ్ ఫోన్లో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుటున్నారు.

# అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

**- 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల**



**గౌహతి, మార్చి31( వెలుతురు):**
త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.

# కర్నాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు

**- పనులను పరిశీలించిన మంత్రి పయ్యావులు**



**బళ్లారి, మార్చి31( వెలుతురు):**
కర్నాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు పనులను ఎపి మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం పరిశీలించారు. డ్యామ్ సైట్ నుంచి సిఎం చంద్రబాబుకు ఫోన్ చేసి.. కొత్త గేట్లు అమరుస్తున్న పనులను వివరించారు. గేట్ల బిగింపు పక్రియ పూర్తయ్యేందుకు ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఏప్రిల్ నెలాఖరుకు పనులు పూర్తికానున్నట్లు పయ్యావుల చెప్పారు. ఎపి ప్రభుత్వం చొరవతో కర్నాటక కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని తెలిపారు. గేట్ల బిగింపు పక్రియ పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందని సిఎం చంద్రబాబు అన్నారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా నిధులు కేటాయింపుపై ముఖ్యమంత్రికి పయ్యావుల ధన్యవాదాలు తెలిపారు.

# నక్సల్ ముక్త్ భారతం

*దేశ ప్రథమ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు తన ఉక్కు సంకల్పంతో 500 పైగా సంస్థానాలను ఒప్పించి భారతదేశంలో విలీనం చేయించి నేటి భారతదేశ స్వరూపానికి ముఖ్య కారకులయ్యారో ఆ అద్భుతానికి ఏ మాత్రం తక్కువ కాకుండా నేటి భారత హోం మంత్రి అమిత్ షా గారు ఐదు దశాబ్దాల పైచిలుకగా 12 పైగా రాష్ట్రాలు 25 కోట్ల పైచిలుకు ప్రజలు వారిని పట్టి పీడిస్తున్న మావోయిజం వామపక్ష నక్సలిజం అంతం చేయడాన్ని సరిపోలుస్తూ కొనియాడక తప్పదు.... నయా "ఉక్కుమనిషి" అని చెప్పక తప్పదు.*

మా చిన్నప్పుడు నుంచి సర్వసాధారణంగా చెవిన పడేవి బాంబు పేలుళ్లు, పోలీసులపై కాల్పులు, మందు పాత్ర పేలుడు దానిలో అనేకమంది అమాయకులు గిరిజనులు పోలీసులు తక్కువ మంది నక్సలైట్లు చనిపోవడం. పొద్దున్నే లేచి రోడ్డు మీదకు వస్తే గోడల పైన నక్సల్ బావజాలం సంబంధించిన నినాదాలు బెదిరింపులు. మావో వాదులు చేస్తున్న హింస అభివృద్ధి కోసమని అన్యాయం పైన తిరగబడటానికని గిరిజనులకు వారి హక్కులు ఇప్పించటానికని అభాగ్యులకు అండగా నిలబడడానికని వింటుండేవాళ్ళం. చిన్నతనంలో పెద్దగా అర్థమయ్యేది కాదు అదే గొప్పది అనుకునేవాళ్లం. పెరిగి పెద్దయ్యాక అప్పుడు అర్థమయింది మామూలు నక్సలైట్ల యుద్ధం పేదరికం మీద కాదు అభివృద్ధి మీద కాదు వారి యుద్ధం ప్రజాస్వామ్యం పైన, వారు నమ్మేది బ్యాలెట్ ని కాదు బుల్లెట్ నీ మాత్రమే అని, వారికి కావాల్సింది ప్రజల ప్రగతి కాదు దేశ ప్రగతిని ఆపటానికి అని, చైనా దేశం నుంచి దిగుమతి చేసుకున్న భావజాలంతో ఈ దేశ అభివృద్ధిని నిరోధించటానికి సృష్టించబడ్డ నయా శక్తులని. సరిహద్దుల్లో చేసేది ప్రత్యక్ష యుద్ధమైతే సరిహద్దుల లోపల మన మధ్య ఉంటూ మన ప్రజల్ని ఉపయోగించుకుంటూ మన అభివృద్ధిని నిరోధించటం వారి ఏకైక లక్ష్యం దానికి వత్తాసు పలికిన కాంగ్రెస్ కమ్యూనిస్టు అర్బన్ నక్సలైట్లు.

తిరుపతి నుండి పశుపతినాథ్ వరకు ఎర్ర కారిడారిని ఏర్పాటు కాశ్మీర్ వేర్పాటువాదులతో చేతులు కలిపి హింస వాదంతో నిండిన వారి సిద్ధాంతాలని అమాయక గిరిజన ప్రజలపై రుద్ది వారి పిల్లల భవిష్యత్తుని కుటుంబాలని అంధకారంలో నెట్టేశారు. రాజ్యాంగం ద్వారా ఏర్పడ్డ ప్రభుత్వ వ్యవస్థలని నిర్వీర్యం చేసి తమకంటూ సొంత ప్రభుత్వాలని మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేసి సమాంతర ప్రభుత్వాన్ని నడిపి ఈ దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టారు. ఇది తప్పనిసరిగా తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రకాలు విదేశీ శక్తులతో కుమ్మక్కై స్వదేశం పైన చేసిన వెన్నుపోటు.

నిజంగా మావోయిస్టు ఉగ్రవాదులకి కావలసింది గిరిజనుల అభివృద్ధి అయితే గత 12 సంవత్సరాలుగా దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో గ్రామ గ్రామాన ప్రతి పేదవాడికి కావలసిన అన్ని సౌకర్యాలు ఇల్లు, త్రాగునీరు, చేతినిండా పని, విద్యుత్తు, రోడ్లు, వైద్యం, పాఠశాలలు ఇలా అన్ని అందిస్తుంటే ప్రభుత్వానికి సహకరించి జనజీవన స్రవంతిలో కలిసి తుపాకులని వదిలిపెట్టి ఎందుకు స్వచ్ఛందంగా ముందుకు రావట్లేదు. అంటే వీళ్లకు కావాల్సింది అభివృద్ధి కాదు కేవలం వాళ్ళ భావజాలం అది పరాయి దేశాల నుండి దిగుమతి చేసుకున్న భావజాలం కోసం మాత్రమే.

55 ఏళ్ల నక్సలిజం హింస దాస్టికాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు హోం మంత్రి అమిత్ షా గారు ప్రభావిత రాష్ట్రాల సహకారంతో "ఆపరేషన్ ఖరార్" పేరుతో తుడిచిపెట్టేయటం నిజంగా భారతదేశానికి ఒక వరం. ఈ మావోయిస్టు పీడ నుండి పేద ప్రజల్ని గిరిజల్ని కాపాడుకోగలుగుతున్నాం. భారత దేశ వికాశానికి స్థూల జాతీయ ఉత్పత్తికి ఈ నక్సలిజం కూడా ఒక అడ్డంకే. రెడ్ కారిడార్ పీడ నుంచి భారతదేశాన్ని విముక్తి కలిగించటానికి తమ ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన వీర జవాన్లను మనం ఈ సందర్భంగా స్పందించుకోవాలి, వారికి జోహార్లు తెలియజేయాలి.

భారతదేశం నక్సలైట్ రహిత దేశంగా మారటం ఆనందాయకం అయితే నక్సల్ భావజాలం కూడా తుడిచిపెట్టుకు పోయిందా అంటే లేదనే చెప్పాలి. ఈ భావజాలికులు రకరకాల రూపంలో రాజకీయ పార్టీల రూపంలో అర్బన్ నక్సలైట్ల రూపంలో మేధావుల రూపంలో మిగిలే ఉన్నారు మాటువేసి ఉన్నారు. ఇటువంటి మేక వన్నె పులులతో తస్మాత్ జాగ్రత్త. మన చుట్టూ అనేక వైరస్ లు ఉంటాయి సరైన అనువైన సమయం కోసం చూస్తుంటాయి వాటికి అదును దొరికితే రెచ్చిపోతున్నట్లుగా పరాయి దేశాల నుంచి దిగుమతి చేసుకునే ఈ నక్సలిజం భావజాలం మళ్లీ పుట్టకుండా మేధావుల ముసుగుల్లో చలామణి అవుతున్న అర్బన్ నక్సల్ పై భారతదేశాన్ని ప్రేమించే పౌరులందరూ ఓ కంట కనిపెడుతూ ఉండాలి.... పారాహుషార్..!!



- పెద్దిరెడ్డి రవికిరణ్,
బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంధ్రప్రదేశ్
9849362580

# హోర్మజ్ జలసంధి ముట్టడి - గ్లోబల్ ఎకానమీ గొంతుపై కత్తి!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

*ప్రపంచ చరిత్రలో కొన్ని క్షణాలు కాలగమనాన్ని మార్చేస్తాయి. ఫిబ్రవరి 28, 2026 తెల్లవారుజామున సరిగ్గా అలాంటి ఒక విస్ఫోటనమే సంభవించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమ్ములపొది నుండి వెలువడిన "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" అనే పిడుగు.ఇరాన్ గడ్డను కంపింపజేయడమే కాదు, గ్లోబల్ ఎకానమీ పునాదులను కదిలించింది. యుద్ధం మొదలై నెల రోజులు దాటినా, ఆ మంటలు ఆరకపోగా,ఇప్పుడు అవి మన వంటింటి గ్యాస్ స్టావ్ వరకు చేరడం అత్యంత ఆందోళనకరం.ఆ రోజు తెల్లవారుజామున ఇరాన్ ఆకాశం నక్షత్రాలతో కాదు, అమెరికా క్షిపణులతో నిండిపోయింది. ఆధునిక యుద్ధ తంత్రంలో అజేయమైనవిగా భావించే బీ-2 స్టెల్త్ బాంబర్లు, శత్రువుల రాడార్లకు చిక్కకుండా దూసుకెళ్లే బీ-1 లాన్సర్లు మరియు విధ్వంసానికి మారుపేరైన బీ-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు ఇరాన్ సైనిక స్థావరాలపై విరుచుకుపడ్డాయి. ఇరాన్ గర్వకారణంగా చెప్పుకునే క్షిపణి కేంద్రాలు క్షణాల్లో బూడిదయ్యాయి.అయితే, అసలైన దెబ్బ ఇజ్రాయెల్ రూపంలో తగిలింది. అమెరికా దాడుల గందరగోళంలో ఉండగానే, ఇజ్రాయెల్ వాయుసేన అత్యంత ఖచ్చితత్వంతో (గాతీవఏఐంఐశీఅ కాతీఐనవ) ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈ మెరుపు దాడిలో ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయతొల్లా ఖమేనీతో పాటు పలువురు కీలక సైనిక అధికారులు హతమవ్వడం ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది.*

ఒక దేశం యొక్క అత్యున్నత నాయకత్వం ఇలా కుప్పకూలడం ఆధునిక చరిత్రలో ఇదే మొదటిసారి. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఇది కేవలం సరిహద్దు యుద్ధం కాదు.. ఇరాన్ ఉనికికే సవాలు విసిరే అస్తిత్వ పోరాటం.యుద్ధం ప్రారంభించడం సులభం, కానీ ముగించడం కష్టం అనే మాట ఇరాన్ విషయంలో అక్షర సత్యమవుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ కూటమి ఇరాన్ శక్తిని తక్కువ అంచనా వేసిందా? అన్న సందేహం కలగక మానదు. యుద్ధం మొదలై 31 రోజులు గడిచినా, ఇరాన్ గెరిల్లా పోరాటం మరియు హౌతీ, హిజ్బుల్లా వంటి ప్రాక్సీ గ్రూపుల మద్దతుతో ప్రతిఘటన కొనసాగిస్తూనే ఉంది. ఇప్పటివరకు అందుతున్న గణాంకాల ప్రకారం సుమారు 2,300 మంది సైనికులు, పౌరులు ఈ మంటల్లో ఆహుతయ్యారు.శాంతి కోసం ప్రయత్నాలు జరగడం లేదని కాదు. అమెరికా 15 అంశాలతో కూడిన ఒక శాంతి ముసాయిదాను ఇరాన్ ముందుంచింది. కానీ, ఇరాన్ దానిని నిష్కర్షగా తిరస్కరించింది. లెబనాన్‌ను కూడా ఈ ఒప్పందంలో భాగం చేయాలన్న ఇరాన్ పట్టుదల శాంతి ప్రక్రియకు అడ్డుగోడగా మారింది. ట్రంప్ ఏప్రిల్ 6 వరకు ఇంధన కేంద్రాలపై దాడులు ఆపుతామని ప్రకటించినా, క్షేత్రస్థాయిలో తుపాకుల మోత తగ్గలేదు. పాకిస్థాన్ ఈ ఇద్దరు దిగ్గజాల మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధమని చెబుతున్నా, అగ్రరాజ్యం మెట్టు దిగుతుందా? ఇరాన్ తన పంతం వీడుతుందా? అన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) హెచ్చరిస్తున్నట్లుగా, ఈ యుద్ధం ఎంతకాలం సాగుతుందనే దానిపైనే రాబోయే దశాబ్ద కాలపు ప్రపంచ ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి ఉంది.ఈ యుద్ధంలో భూభాగం కంటే జలభాగమే అత్యంత కీలకంగా మారింది. అదే హోర్మజ్ జలసంధి (Strait of Hormuz). భూగోళంపై ఉన్న అత్యంత వ్యూహాత్మకమైన సముద్ర మార్గం ఇది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడి చమురులో దాదాపు 20 శాతం ఈ ఇరుకైన మార్గం గుండానే వెళ్లాలి. అంటే రోజుకు సుమారు 20.9 మిలియన్ బ్యారెళ్ల చమురు!ప్రస్తుతం ఇరాన్ ఈ జలసంధిని అడ్డం పెట్టుకుని ప్రపంచాన్ని బ్లాక్ మెయిల్ చేస్తోంది. యుద్ధం కారణంగా ఈ మార్గం మూసుకుపోవడం అనేది ప్రపంచ ఇంధన వ్యవస్థకు పట్టిన స్ట్రోక్ వంటిది. అంతర్జాతీయ ఇంధన సంస్థ (IEA) దీనిని చరిత్రలోనే అతిపెద్ద చమురు షాక్ అని అభివర్ణించింది. యుద్ధానికి ముందు 70 డాలర్లు ఉన్న బ్రెంట్ క్రూడ్ ధర ఇప్పుడు 100 డాలర్లను దాటిపోయింది. నిపుణుల అంచనా ప్రకారం, యుద్ధం మరో నెల కొనసాగితే ఈ ధర 150 డాలర్లకు చేరుకోవచ్చు. ఇది 1973 నాటి చమురు సంక్షోభాన్ని తలపిస్తోంది. అప్పట్లో కార్లు రోడ్లపై ఆగిపోయాయి, ఇప్పుడు విమానాలు కూడా నేలకే పరిమితమయ్యే ప్రమాదం కనిపిస్తోంది.

భారతదేశం లాంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశానికి చమురు అనేది ప్రాణవాయువు వంటిది. మనం వాడుతున్న చమురులో 88 శాతం విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాము. గల్ఫ్ దేశాలలో చిన్న నిప్పురవ్వ రాజేసుకున్నా, దాని వేడి మన జేబులకు తగులుతుంది. హోర్మజ్ జలసంధి మూతపడటంతో మన దేశానికి వచ్చే ఎల్.ఎన్.జి (LNG) నౌకలు నిలిచిపోయాయి.పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి గారు చెప్పినట్లుగా, ముడి చమురు ధరలు ఆకాశాన్నంటడం వల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు 150 రూపాయలు దాటే పరిస్థితి నెలకొంది. అయితే, సామాన్యుడిపై భారం పడకుండా మోదీ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన అడుగు వేసింది. పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు 13 రూపాయల నుండి 3 రూపాయలకు తగ్గించింది. డీజెల్‌పై 10 రూపాయల సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల నష్టం వాటిల్లినా, ద్రవ్యోల్బణం పెరగకుండా ఉండటానికి ఇది అవసరమైన సర్జికల్ స్ట్రైక్ అని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. వంటింట్లో పేలుతున్న గ్యాస్ బాంబు ఎందుకీ భారం?




మధ్యతరగతి గృహిణిని ఇప్పుడు భయపెడుతున్నది యుద్ధం కాదు, గ్యాస్ సిలిండర్ ధర. మార్చి 7 నుండి దేశీయ LPG సిలిండర్ ధర 60 రూపాయలు పెరిగి, ఢిల్లీ వంటి నగరాల్లో 913 రూపాయలకు చేరుకుంది. వాణిజ్య సిలిండర్ల ధరలు 1,884 రూపాయల మార్కును దాటేశాయి.దీనికి ప్రధాన కారణం ఏమిటి? మనం వంటగ్యాస్ కోసం ప్రధానంగా కతార్, యూఏఈ మరియు ఒమాన్ దేశాలపై ఆధారపడతాము. ఈ దేశాల నుండి వచ్చే ఓడలన్నీ హోర్మజ్ జలసంధి దాటుకుని రావాల్సిందే. అక్కడ యుద్ధ నౌకలు మోహరించి ఉండటంతో, బీమా కంపెనీలు నౌకలకు ఇన్సూరెన్స్ ఇవ్వడం ఆపేశాయి లేదా విపరీతంగా పెంచేశాయి. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి, ఆ భారం వినియోగదారునిపై పడుతోంది. కొన్ని నగరాల్లో గ్యాస్ కొరత ఏర్పడటంతో రేషనింగ్ పద్ధతిలో సిలిండర్లు పంపిణీ చేస్తున్నారు. ఇది హోటల్ వ్యాపారంపై మరియు వీధి వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆహార పదార్థాల ధరలు పెరగడానికి ఇది పరోక్ష కారణమవుతోంది.సంక్షోభ సమయంలో భారతదేశం ఎప్పుడూ తనదైన ముద్ర వేస్తుంది. ఇటు అమెరికాతో స్నేహాన్ని కొనసాగిస్తూనే, అటు ఇరాన్‌తో దౌత్య మార్గాల్లో భారత్ చర్చలు జరిపింది. ప్రధానమంత్రి మోదీ స్వయంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో మాట్లాడి, మానవీయ కోణంలో ఇంధన సరఫరాకు ఆటంకం కలిగించవద్దని కోరారు.దీని ఫలితంగా ఒక అద్భుతం జరిగింది. మార్చి 14న, యుద్ధ మేఘాల మధ్యే భారతీయ జెండాతో ఉన్న రెండు భారీ గ్యాస్ నౌకలు శివాలిక్ మరియు నందదేవి సుమారు 92,700 మెట్రిక్ టన్నుల LPGతో హోర్మజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. ఇది భారత దౌత్య విజయం మాత్రమే కాదు, కోట్లాది మంది భారతీయుల వంటిళ్లలో మంట ఆరకుండా చేసిన గొప్ప ప్రయత్నం. ప్రస్తుతం గ్యాస్ నిల్వలు కొంత స్థిరంగా ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రభుత్వం భరోసా ఇస్తోంది.ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తోంది, కానీ పౌరులుగా మనకూ బాధ్యత ఉంది. ఇంధన సంక్షోభం ఎదురైనప్పుడు పొదుపే పరమావధి కావాలి.గ్యాస్ కొరత వస్తుందనే భయంతో అనవసరంగా సిలిండర్లను స్టాక్ చేయకండి. ఇది కృత్రిమ కొరతకు దారితీస్తుంది. సాధ్యమైనంత వరకు ఇండక్షన్ స్టావ్‌లను వాడటం వల్ల గ్యాస్ వినియోగాన్ని తగ్గించవచ్చు. సోలార్ ఇంధనాన్ని ప్రోత్సహించాల్సిన సమయం ఆసన్నమైంది.అనవసర ప్రయాణాలను తగ్గించుకోవడం, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లేదా షేర్ ఆటోలను వాడటం ద్వారా పెట్రోల్ వినియోగాన్ని నియంత్రించవచ్చు. యుద్ధం వల్ల వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉన్నందున, అనవసర ఖర్చులకు చెక్ పెట్టడం మంచిది.మధ్యప్రాచ్యం అంటేనే ఒక విస్ఫోటనాల కేంద్రం. కానీ, ఈసారి యుద్ధం మన గడప వరకు వచ్చింది. ఇరాన్ యుద్ధం ప్రపంచ రాజకీయాలను ఏ తీరానికి చేరుస్తుందో కాలమే నిర్ణయించాలి. కానీ, భారతదేశం లాంటి దేశం ఇటు యుద్ధం వల్ల వచ్చే ఆర్థిక ఒత్తిడిని, అటు ప్రజల అవసరాలను సమన్వయం చేసుకుంటూ సాగుతుండటం విశేషం.చీకటి ఎంత గాఢంగా ఉన్నా, వెలుగు రేఖలు ఎక్కడో ఒకచోట పుడతాయి. శాంతి చర్చలు సఫలమై, ఇరాన్ గడ్డపై తుపాకుల మోత ఆగిపోయి, హోర్మజ్ జలసంధిలో నౌకల రాకపోకలు మళ్లీ మొదలవుతాయని ఆశిద్దాం. అప్పటివరకు మనం అప్రమత్తంగా ఉందాం, పొదుపుని ఆయుధంగా మలుచుకుందాం. యుద్ధం ఎక్కడో జరుగుతున్నా, దానిని జయించే శక్తి మన దేశ ఆర్థిక క్రమశిక్షణలోనే ఉంది.

# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం...

**- దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త బి నరసింహామూర్తి, ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు ల పిలుపు**

**- ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం గోశాలలో మొక్కలు నాటిన అధికారులు, సిబ్బంది**



**యాదగిరిగుట్ట , మార్చి 31 ( వెలుతురు )**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని యాదగిరిగుట్ట దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త బి నరసింహామూర్తి దేవస్థానం ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు లు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ( ఎస్పీఎఫ్ ) డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు కమాండంట్ ఎన్. త్రినాథ్ సూచనల మేరకు మంగళవారం యాదగిరిగుట్ట గోశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ విభాగం ఇప్పటికే సంరక్షిస్తున్న గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి దేవస్థాన చైర్మన్ శ్రీ బి. నరసింహామూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం వంశపారంపర్య ధర్మకర్త నరసింహామూర్తి ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎస్పీఎఫ్ విభాగం మొక్కల పెంపకానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని అన్నారు . పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. దేవస్థానం గోశాలలో ఇప్పటికే పెద్ద ఎత్తున ముక్కలు నాటే కార్యక్రమాన్ని చెట్లు పెంచే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఎక్కడికక్కడ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని చెట్లతోనే పర్యావరణం పదిలంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరిలో ఈ స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిఆర్సీ,డిఏలు విడుదల చేయాలి

**- లేకుంటే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం**

**- పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్**

**నల్లగొండ,మార్చి31( వెలుతురు):**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పీఆర్సీ, డీఏలను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా కులగణన రెమ్యూనరేషన్ ఇవ్వలేదని, కంటి తూడుపుగా గత సంవత్సర ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యూయేషన్ డబ్బులు విడుదల చేస్తున్నారని, అలా కాకుండా పూర్తి స్థాయిలో అందజేయాలని లేని పక్షంలో పదో తరగతి స్పాట్ బహిష్కరిస్తామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. నల్లగొండతో పాటు పలు ప్రాంతాలోని పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంగళవారం రాత్రి వరకు పీఆర్సీ, డీఏ, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. కుల గణన చేసిన సర్వే రెమ్యూనరేషన్స్ సహితం ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, నల్లగొండ ఎంఈఓ కత్తుల అరుంధతి, పీఆర్టీయూ నల్లగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల భాస్కర్ గౌడ్, బొడ్డు నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

**- నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన**

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**

తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

# కూకట్‌పల్లిలో దారుణ ఘటన

**- ఇద్దరు బిడ్డలను చంపి తల్లి ఆత్మహత్య**

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది. కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

# రామాయణ టీజర్ 2న విడుదల


బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




# యూట్యూబ్‌లో దురంధర్-2

## ఫిర్యాదుతో తొలగించిన నిర్వాహకులు

బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్ 2' పైరసీ ఉచ్చులో చిక్కుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం.. యూట్యూబ్‌లో లీక్ కావడం కలకలం రేపుతుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా నడుస్తున్న ఈ సినిమా పూర్తి నిడివి గల పైరేటెడ్ వెర్షన్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యూట్యూబ్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేశారు. దీంతో మొబైల్ ద్వారా రికార్డ్ చేసిన దాదాపు 4 గంటల నిడివి గల ఈ వీడియోను అప్పటికే వేలాది మంది నెటిజన్లు వీక్షించారు. అయితే ఈ పైరసీ అప్‌లోడ్‌ను గమనించిన అభిమానులు వెంటనే సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ట్యాగ్ చేస్తూ అలర్ట్ చేశారు. ఇక అభిమానుల నుంచి వచ్చిన సమాచారంతో చిత్రబృందం తక్షణమే రంగంలోకి దిగి, యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. ఆ పైరేటెడ్ లింక్‌ను విజయవంతంగా డిలీట్ చేసింది యూట్యూబ్. మరోవైపు ఈ పైరసీ అడ్డంకులు వలన సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం జోరు తగ్గలేదు. కేవలం రెండు వారాల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1400 కోట్ల మైలురాయికి చేరువలో ఉంది. ఇప్పటికే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచి 'బాహుబలి 2' రికార్డులను సైతం అధిగమించింది. రణవీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్ మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం రికార్డుల వేటను కొనసాగిస్తోంది.








# వరుస సినిమాలో ప్రభాస్ బిజీ

ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



# కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

## ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) మార్చ్ 31 :** టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.



# విమర్శలను పట్టించుకోవడం మానేశా

## నిర్మాత కొణిదెల నీహారిక

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.

# ఓటీటిలోకి రాధిక తాయ్ కిళవి మూవీ

సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు. 63 ఏళ్ల వయసులో రాధిక దాదాపు 5 గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని మరీ పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. ఈ సినిమా కథవిషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథలో పవునుత్తాయి (రాధికా శరత్‌కుమార్) ఒక కఠినమైన వడ్డీ వ్యాపారి. అయితే ఊహించని విధంగా ఆమె పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద 160 తులాల బంగారం ఉందనే వార్త తెలుసుకున్న ఆమె ముగ్గురు కొడుకులు వేర్వేరు ప్రాంతాల నుంచి హుటాహుటిన ఊరికి చేరుకుంటారు. ఆ బంగారాన్ని దక్కించుకోవడానికి వారు చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే కామెడీ మరియు ఎమోషన్స్‌తో ఈ సినిమా సాగుతుంది.



## బిజెపిలో చేరిన టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్

**- మంత్రులు కిరణ్ రిజిజు,ముందార్ సమక్షంలో చేరిక**

**న్యూఢిల్లీ,మార్చి31( వెలుతురు):**

టెన్నిస్ దిగ్గజ క్రీడాకారుడు, 18 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ విజేత లియాండర్ పేస్ భారతీయ జనతా పార్టీలో మంగళవారంనాడు చేరారు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, సుకాంత మజుందార్ సమక్షంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో లియాండర్ పేస్ పోటీ చేసే అవకాశం ఉంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. పార్టీలో చేరే అవకాశం ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు ఈ సందర్భంగా లియాండర్ పేస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది టికెట్ వ్యవహారం కాదని, ఇదో బాధ్యతని చెప్పారు. 'ఖేలో ఇండియా'తో దేశానికి, యువతకు సేవచేసే అవకాశం తనకు వచ్చిందన్నారు. యువతకు ప్రధానమంత్రి ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని అదే అకింతభావంతో యువతపై తాను దృష్టి సారిస్తానని చెప్పారు. లియాండర్ పేస్‌కు కోల్‌కతా వంటి అర్బన్ ప్రాంతాల్లో మంచి గుర్తింపు ఉండటంతో ఆయనను పశ్చిమబెంగాల్ ఎన్నికల బరిలో దింపాలని బీజేపీ ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. పేస్‌కు ఉన్న క్లీన్ ఇమేజ్‌తో ఎగువ మధ్య తరగతి ఓటర్లు, పట్టణ ప్రాంత నియోజకవర్గాలు, క్రీడాభిమానులను మరింతగా ఆకర్షించవచ్చని బీజేపీ భావిస్తోంది. దేశంలోని ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుల్లో ఒకరైన లియండర్ పేస్.. టెన్నిస్ డబుల్స్‌లో ప్రపంచ ఖ్యాతి పొందారు. ఒలింపిక్ మెడల్ విజేత మాత్రమే కాకుండా ఏడు ఒలింపిక్స్ గేమ్స్ ఆడిన క్రెడిట్ ఆయనదే. 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకుని టెన్నిస్‌లో ఒలింపిక్ మెడల్ గెలుచుకున్న తొలి ఆసియన్‌గా గుర్తింపు పొందారు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్లలో ఆనేక విజయాలను ఆయన సొంతం చేసుకున్నారు. ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్స్‌లో మూడుసార్ల చొప్పున, ఆస్ట్రేలియా, వింబుల్డన్ టైటిల్స్‌ను ఒక్కోసారి గెలుచుకోవడమే కాకుండా మెన్స్ డబుల్స్‌లో పలు టైటిల్స్ గెలుచుకున్నారు. 10 మిక్స్‌డ్ డబుల్స్ గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలుచుకుని టెన్నిస్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ డబుల్ ప్లేయర్స్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇండియాలోని ప్రముఖ టెన్నిస్ ప్లేయర్లలో ఒకరైన మహేశ్ భూపతి భాగస్వామ్యంతో అనేక విజయాలు సాధించారు పేస్. ప్రస్తుతం.. బెంగాల్ టెన్నిస్ అసోయేషన్ అధ్యక్షుడిగా లియాండర్ పేస్ ఉన్నారు.

## ఇప్పపూవు సారాకు వేల ఏళ్ల చరిత్ర

**- దీనిపై మాట్లాడితే దుష్ప్రచారమా?**

**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**

తను ఇప్పపూవు సారా గురించి చెబితే తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా అంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు.ఇప్పసారాకు శతాబ్దాల చరిత్ర ఉందని అనిరుధ్‌రెడ్డి ఇటీవల వెల్లడించారు. ఈ రకమైన సారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. గతంలో దీన్ని తాగి 110 ఏళ్లు బతికారని ఆయన వివరించారు. అనిరుధ్ వ్యాఖ్యలపై ప్రజలు తమదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. ఈ సందర్భంగా సినీతారలపై అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించు కోవాలని ఆయన సూచించారు. వారిపైనే అధికంగా డ్రగ్స్ ర్యూమర్స్ ఉన్నాయని గుర్తుచేశారు. కానీ రాజకీయ నాయకులపై ఈ పుకార్లు తక్కువేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించు కోవాలంటూ సినీనటులకు సూచించారు. డ్రగ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే షూటింగ్స్‌లో పాల్గొనేందుకు అనుమతించాలని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ బారినపడిన వారు చిత్ర పరిశ్రమలలోనే అధికంగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. సీఎం రేవంత్ మద్యం, ధూమం వంటివాటికి దూరంగా ఉంటారన్నారు. తాము కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనుకుంటున్నామని అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు.

## నూతన డీఈఓ కు సవాల్ విసురుతున్న....

# సమస్యలు , వివాదాలు

**- యాదగిరిగుట్ట దేవస్థానం నూతన డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రతాప నవీన్ కుమార్**

**- వివాదాలు, సమస్యలతో సతమతమవుతున్న యాదగిరిగుట్ట దేవస్థానం**

**- సౌమ్యుడిగా , కలుపుగోలుతనం ఉన్న అధికారిగా పేరున్న ప్రతాప నవీన్ కుమార్**

**- పరిపాలనలో నవీన్ కుమార్ తనదైన ముద్ర వేసేనా? అంటూ చర్చలు...**

**- లాబీయింగ్, ఒత్తిళ్లు , పైరవీలను ఎదుర్కొనేందుకు నూతన డిఇఓ అనుసరించబోయే వ్యూహం ఏమిటి ?**

**- ఎట్టకేలకు హాట్ సీట్లో కూర్చున్న నూతన డీఈవో ప్రతాప రవికుమార్ మున్ముందు ఎలా వ్యవహరించబోతున్నారంటూ చర్చలు...**

**యాదగిరిగుట్ట , మార్చి 31 ( వెలుతురు )**

ఊహించని పరిణామాలు , ఉత్కంఠ భరిత పరిస్థితుల నేపథ్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం నూతన డీఈవోగా ప్రతాప నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన డిఈఓ గా బాధ్యతలు స్వీకరించే వరకు అసలు నవీన్ కుమార్ యాదగిరిగుట్ట దేవస్థానం డీఈవోగా బాధ్యతలు స్వీకరించేనా ? లేదా ? అనే ఆసక్తికరమైన చర్చ కొనసాగింది . ఎట్టకేలకు ఇంతకుముందు డిఇఓగా ఉన్న భాస్కర్ శర్మ ను ప్రభుత్వం వేములవాడ దేవస్థానానికి బదిలీ చేయడంతో ప్రతాప నవీన్ కుమార్ యాదగిరిగుట్ట దేవస్థానం నూతన డీఈవోగా బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. గతంలోనే ఆయనకు డీఈవోగా ప్రమోషన్ వచ్చినప్పటికీ యాదగిరిగుట్ట దేవస్థానంలో మరో డిఈఓ పోస్టు లేకపోవడంతో నవీన్ కుమార్ ఏఈఓ గానే విధులు నిర్వహిస్తున్నారు . ఇక ఇంతకుముందు ఇక్కడ డీఈవోగా బాధ్యతలు నిర్వహించిన భాస్కర్ శర్మ బదిలీపై వేములవాడకు వెళ్లడంతో ఆయన స్థానంలో నవీన్ కుమార్ పూర్తిస్థాయి డీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. వేములవాడ దేవస్థానానికి చెందిన ప్రతాప నవీన్ కుమార్ యాదగిరిగుట్ట దేవస్థానానికి బదిలీపై వచ్చి ఏఈఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సుమారు 22 నెలలుగా ఆయన యాదగిరిగుట్టలో ఏ ఈ ఓ గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఆయనకు 2024 అక్టోబర్ లో డిఇఓగా ప్రమోషన్ వచ్చింది . కానీ యాదగిరిగుట్టలో డిఈఓ పోస్ట్ ఒక్కటే ఉండడంతో భాస్కర్ శర్మ డి ఈ ఓ పోస్టులో కొనసాగుతూ వచ్చారు. డీఈవోగా ప్రమోషన్ పొందినప్పటికీ మరో డిఇఓ పోస్టు లేకపోవడంతో ప్రతాప నవీన్ కుమార్ ఏఈఓ గానే విధులు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం భాస్కర్ శర్మ ను ప్రభుత్వం వేములవాడకు బదిలీ చేయడంతో ప్రతాప నవీన్ కుమార్ పూర్తిస్థాయి డీఈఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు దేవస్థానం అధికారిగా సుమారు 30 ఏళ్ల అనుభవం ఉంది. సౌమ్యుడిగా , వివాద రహితుడిగా పేరున్న ప్రతాప నవీన్ కుమార్ యాదగిరిగుట్ట దేవస్థానంలో డీఈవోగా పరిపాలనలో మున్ముందు ఎలాంటి ముద్ర వేయనున్నారు అనే అంశంపై ప్రస్తుతం ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. యాదగిరిగుట్ట దేవస్థానం ను తరచుగా పలు సమస్యలు, వివాదాలు చుట్టుముడుతుంటాయి. అనేక రకాల



వివాదాలను సమస్యలను ఆయన ఏ విధంగా పరిష్కరించగలరు ? అనేది వేచి చూడాలి. ఇటీవల వివాదంగా మారిన టెండర్ల వ్యవహారం, ఎస్సీ ఉద్యోగులకు ప్రమోషన్లు రావడంలేదని ఆందోళనలు, దేవస్థానంలో వివాదం రేపుతున్న జాతా శౌచం, అధికారులు సిబ్బంది, అర్చకుల ఇబ్బందులు సమస్యలు , టెండర్ దారుల వ్యవహారాలు , దుకాణదారుల సమస్యలు , వివాదాలను ఆయన ఏ విధంగా పరిష్కరించగలరు ? అనే అంశంపై పలువురు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ఒకింత సౌమ్యుడు , వివాదరహితుడుగా పేరున్న ఆయన ఇలాంటి వ్యవహారాలలో దూకుడుగా వెళ్లగలరా ? లేక ఒత్తిళ్లు పైరవీలు లాబీయింగ్ కు లొంగిపోతారా ? అనేది ప్రశ్నార్థకంగా మారింది. పైరవీలు లాబీయింగ్ రాజకీయ ఒత్తిళ్లను ఆయన ఎలా తట్టుకుంటారు ? అనేది వేచి చూడాలి... ఆయనకు దేవస్థానంలో మిగిలిన అధికారులు సిబ్బంది సహకరిస్తారా ? లేదా ? అనేది ప్రశ్నార్థకం అనే చెప్పవచ్చు . ఏది ఏమైనప్పటికీ నూతన డీఈవో గా బాధ్యతలు స్వీకరించిన ప్రతాప నవీన్ కుమార్ పైనే ప్రస్తుతం అందరి దృష్టి ఉంది. ఆయన తీసుకోబోయే నిర్ణయాలు, చర్యలు ఎలా ఉంటాయి ? అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు . ముఖ్యంగా ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, అర్చకుల కు సంబంధించిన వ్యవహారాలలో ఆయా కఠిన తరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఆయన నిర్ణయాలు ఎలా ఉంటాయి ? అనేది ఆసక్తికరంగా మారింది. అవసరమైనప్పుడు నూతన డిఈఓ ప్రతాప నవీన్ కుమార్ కాస్త కఠినంగానే వ్యవహరిస్తారా ? లేక ఒత్తిళ్లకు పైరవీలకు లొంగుతారా ? అనేది మున్ముందు తేలనుంది. ప్రభుత్వం, దేవాదాయ శాఖ నిబంధనల మేరకు, చట్ట ప్రకారం తాను ముందుకు సాగుతానని , ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా అందరి సహకారంతో ముందుకు సాగుతానని నూతన డీఈవో గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రతాప రవికుమార్ స్పష్టం చేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం అధికారులు సిబ్బంది స్థానికులు భక్తుల సహకారంతో దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. దేవస్థానంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతానని తెలిపారు . ప్రధానంగా దేవస్థానంలో భక్తులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు . భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి పూర్తిస్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేయడమే తమ ప్రథమ కర్తవ్యం అని అన్నారు . ఇందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని , అందరి సహకారంతో తాను డి ఈ ఓ గా ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా విధులు నిర్వహిస్తానని ప్రతాప రవికుమార్ స్పష్టం చేశారు. అయితే మున్ముందు ఆయా కీలకమైన అంశాలలో, కఠిన తరమైన వ్యవహారాలలో ఆయన ధోరణి ఎలా ఉండబోతుంది ? ఆయన తీసుకునే నిర్ణయాలు ఏ విధంగా ఉంటాయనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



**- పుట్ట హనుమంత్**
**( సీనియర్ జర్నలిస్టు )**




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com